# అత్తాపూర్ లో భారీ అగ్ని ప్రమాదం



వివరాలు 9లో..

జాతీయ తెలుగు దినపత్రిక
ప్రజాజ్యోతి
ప్రతి అక్షరం ప్రజల కోసం
స్టేట్ రౌండప్
STATE ROUNDUP
బుధవారం 11, ఫిబ్రవరి 2026 | www.prajajyothinews.com | పేజీలు :10





## 60 కోట్ల విలువైన భూమి చుట్టూ..

# హైడ్రా ఫెన్సింగ్

- నార్సింగిలో 3 వేల గజాల పార్కును కాపాడిన హైడ్రా
- గతంలో మున్సిపల్ అధికారులు కూల్చివేసిన ఆగని కబ్జా





రాజేంద్రనగర్, ఫిబ్రవరి 10 (ప్రజా జ్యోతి) రంగారెడ్డి జిల్లా గండిపేట మండలం, నార్సింగిలోని అరుణోదయ హౌసింగ్ సొసైటీలోని పార్కును కబ్జాల చెర నుంచి సోమవారం హైడ్రా అధికారులు విముక్తి కల్పించారు. నార్సింగి సబ్ రిజిస్ట్రార్ కార్యాయానికి చేరువులో అరుణోదయ కాలనీ హుడా అనుమతి పొందిన లే ఔట్లో 6078 గజాలు పార్కు కోసం కేటాయించారు. ఈ పార్కు స్థలంపై స్థానికంగా ఉన్న వారి కన్ను పడింది. ఇప్పటికే 3 వేల గజాల వరకూ అక్రమ నిర్మాణాలు వచ్చేశాయి. మిగిలిన 3 వేల గజాల పార్కు స్థలంలో 1600 ల గజాలను స్థానికంగా ఉన్న వ్యక్తి కబ్జా చేశారు. ప్రీకాస్ట్ ప్రహరీ నిర్మించి అందులో షెడ్డులు వేశారు. ఈ 1600ల గజాల ఆక్రమణలపై గతంలో నార్సింగి మున్సిపాలిటీ అధికారులు చర్యలు తీసుకుని నిర్మాణాలను తొలగించారు. అయినా కబ్జాలు ఆగలేదు. నార్సింగి మున్సిపాలిటీ ఇప్పుడు జీహెచ్

వివరాలు7లో..

## ఎల్బీనగర్ నియోజకవర్గంలో రెండేళ్లలోనే వందల కోట్ల అభివృద్ధి: మంత్రి శ్రీధర్ బాబు

- టీపీసీసీ క్యాంపెయిన్ కమిటీ చైర్మన్, మాజీ ఎంపీ మధుయాష్కిగౌడ్
- ఎల్బీనగర్ నియోజకవర్గంలో రూ. 45 కోట్ల అభివృద్ధి పనులకు ఎమ్మెల్సీలు, కార్పోరేటర్లతో కలిసి శంకుస్థాపనలు చేసిన మంత్రి శ్రీధర్ బాబు







## మహాశివరాత్రి, రంజాన్ పండగల సందర్భంగా ప్రత్యేక ఏర్పాట్లు చేయాలి

- అధికారులతో సమీక్ష సమావేశం నిర్వహించిన
- మాజీ మంత్రి ఎమ్మెల్యే సబితా ఇంద్రారెడ్డి

మహేశ్వరం, ఫిబ్రవరి 10,(ప్రజా జ్యోతి) మహేశ్వరం నియోజకవర్గంలోని జలపల్లి డిప్యూటీ కమిషనర్ కార్యాలయంలో జీహెచ్ఎంసీ డిప్యూటీ కమిషనర్, డీఏఈలు ఇతర అధికారులతో సమీక్ష సమావేశాన్ని మాజీ మంత్రి, మహేశ్వరం ఎమ్మెల్యే శ్రీమతి సబితా ఇంద్రారెడ్డి నిర్వహించారు.ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ, రానున్న

6లో.



## యాప్రాల్ మల్లన్న ఆలయంలో అంగరంగ వైభవంగా 91వ వార్షిక బ్రహ్మోత్సవాలు

వివరాలు8లో..

# నార్సింగిలో 3 వేల గజాల పార్కును కాపాడిన హైడ్రా

- గతంలో మున్సిపల్ అధికారులు కూల్చివేసిన ఆగని కబ్జా
- 60 కోట్ల విలువైన భూమి చుట్టూ హైడ్రా ఫెన్సింగ్









**రాజేంద్రనగర్, ఫిబ్రవరి 10 (ప్రజా జ్యోతి)** రంగారెడ్డి జిల్లా గండిపేట మండలం, నార్సింగిలోని ఆరుణోదయ హౌసింగ్ సొసైటీలోని పార్కును కబ్జాల చెర నుంచి సోమవారం హైడ్రా అధికారులు విముక్తి కల్పించారు. నార్సింగి సబ్ రిజిస్ట్రార్ కార్యాయానికి చేరువులో అరుణోదయ కాలనీ హుడా అనుమతి పొందిన లే ఔట్లో 6078 గజాలు పార్కు కోసం కేటాయించారు. ఈ పార్కు స్థలంపై స్థానికంగా ఉన్న వారి కన్ను పడింది. ఇప్పటికే 3 వేల గజాల వరకూ అక్రమ నిర్మాణాలు వచ్చేశాయి. మిగిలిన 3 వేల గజాల పార్కు స్థలంలో 1600 ల గజాలను స్థానికంగా ఉన్న వ్యక్తి కబ్జా చేశారు. ప్రీకాస్ట్ ప్రహరీ నిర్మించి అందులో షెడ్డులు వేశారు. ఈ 1600ల గజాల ఆక్రమణలపై గతంలో నార్సింగి మున్సిపాలిటీ అధికారులు చర్యలు తీసుకుని నిర్మాణాలను తొలగించారు. అయినా కబ్జాలు ఆగలేదు. నార్సింగి మున్సిపాలిటీ ఇప్పుడు జీహెచ్ ఎంసీలో కలవడం ఈ ప్రక్రియ కొనసాగుతుండగానే ఇదే అదనుగా మళ్లీ 1600ల గజాలను తన స్వాధీనంలో ఉంచుకున్నాడు. చుట్టూ ప్రీకాస్ట్ ప్రహరీ నిర్మించి.. లోపల తాత్కాలిక షెడ్డులు కూడా కట్టాడు. ఈ కబ్జా పూర్వాపరాలను వివరిస్తూ స్థానికులు హైడ్రా ప్రజావాణిలో ఫిర్యాదు చేశారు. హైడ్రా కమిషనర్ ఏవీ రంగనాథ్ ఆదేశాలమేరకు హైడ్రా అధికారులు రెవెన్యూ, మున్సిపాలిటీ అధికారులతో క్షేత్రస్థాయిలో పరిశీలించారు. పార్కు స్థలంగానే నిర్ధారించుకున్నారు. మొత్తం పార్కు స్థలం 6078 గజాలు కాగా 3వేల గజాల వరకూ అక్రమ కట్టడాలు వచ్చేశాయి. మిగిలిన 3వేల గజాలను హైడ్రా సోమవారం కాపాడారు. పార్కు హద్దులను నిర్ధారిస్తూ చుట్టూ హైడ్రా ఫెన్సింగ్ వేసింది. పార్కు కోసం కేటాయించిన స్థలంగా పేర్కొంటూ హైడ్రా అధికారులు బోర్డులు ఏర్పాటు చేశారు. దీనితో సానికులు హైడ్రా అధికారులకు కృతజ్ఞతలు తెలిపారు.

# అత్తాపూర్ లో భారీ అగ్ని ప్రమాదం

- ఆదర్శ కార్ షోరూం సర్వీసింగ్ సెంటర్ లో చెలరేగిన మంటలు
- మూడు కార్లు పూర్తిగా దగ్ధం, భారీగా ఆస్తి నష్టం
- ప్రమాద సమయంలో సర్వీసింగ్ సెంటర్లో 50 కార్లు
- రెండు ఫైరింజన్లతో మంటలను ఆర్పిన అగ్నిపాపక సిబ్బంది



**రాజేంద్రనగర్, ఫిబ్రవరి 10 (ప్రజా జ్యోతి)** అత్తాపూర్ ఉప్పర్ పల్లిలోని ఆదర్శ కారు షోరూం సర్వీసింగ్ సెంటర్లో సోమవారం అర్ధరాత్రి భారీ అగ్ని ప్రమాదం జరిగింది. సర్వీసింగ్ సెంటర్లోని స్క్రాప్ గోడౌన్ లో మంటలు చేలరేగి మూడు కార్లు పూర్తిగా దగ్ధమయ్యాయి. వివరాల్లోకి వెళితే రంగారెడ్డి జిల్లా రాజేంద్రనగర్ నియోజకవర్గం అత్తాపూర్ ఉప్పర్ పల్లి 185 పిల్లర్ నెంబర్ వద్ద అన్న ఆదర్శ షోరూం సర్వీసింగ్ సెంటర్ లో సోమవారం అర్ధరాత్రి మంటలు చెలరేగాయి. దీంతో సర్వీసింగ్ సెంటర్ పక్కనే ఉన్న హ్యాపీ హోమ్స్ అపార్ట్మెంట్ వాసులు ప్రమాదాన్ని గుర్తించి అగ్నిమాపక సిబ్బందికి సమాచారం అందించారు. సమాచారం అందుకున్న అగ్నిమాపక సిబ్బంది ఘటనా స్థలానికి చేరుకుని రెండు ఫైరింజన్ ల సహాయంతో మంటలను అదుపు చేశారు. ప్రమాద సమయంలో సర్వీసింగ్ సెంటర్లో సుమారు 50 కి పైగా వాహనాలు ఉన్నాయి. ఈ ప్రమాదం జరిగిన సమయంలో సర్వీస్ సెంటర్ లో ఎవరు లేకపోవడంతో ప్రాణాపాయం తప్పింది. ఫైర్ సిబ్బంది సకాలంలో స్పందించి మంటలను అదుపు చేయడంతో పెను ప్రమాదం తప్పింది. స్క్రాప్ గోదాంలో నిల్వ ఉంచిన ప్లాస్టిక్ వ్యర్థాలతో ప్రమాదం జరిగినట్లు అధికారులు ప్రాథమిక అంచనా కు వచ్చారు. షోరూం నిర్వాహకుల ఫిర్యాదు మేరకు రాజేంద్రనగర్ పోలీసులు కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నారు.

# అక్రమంగా మట్టి తవ్వకాలు

**కేశంపేట ఫిబ్రవరి 10 (ప్రజా జ్యోతి)** అక్రమంగా మట్టి తరలిస్తున్నట్లు సమాచారం అందడంతో మంగళవారం కేశంపేట సీఐ నరహరి ఆదేశాల మేరకు ఉదయం 10:30 గంటల ప్రాంతంలో పోలీస్ సిబ్బంది భైర్ ఖాన్ పల్లి గ్రామ సమీపంలో పోలీసులు పెట్రోలింగ్ నిర్వహిస్తుండగా తెత్తే కుంట తండా నుండి భైర్కన్ పల్లి గ్రామం వైపు మట్టిలోడుతో వెళుతున్న రెండు అశోక్ లీలాండ్ టిప్పర్ వాహనాలను గుర్తించి ఆపి పోలీసులు విచారించగా టిప్పర్ డ్రైవర్లు ఎలాంటి అనుమతి పత్రాలు చూపించలేక పోవడంతో విచారణలో వాహన సంబంధిత అధికారి కల్వకోల్ గ్రామానికి చెందిన కొండనీ లక్ష్మణ్ ఆదేశాల మేరకు మట్టి రవాణా బయట విక్రయాని తీసుకు వెళ్తున్నట్లు తెలిపారు వాహనాల నెంబర్లూ 07ఖజూ 2333 (2)ాూ 27ుఖ9888 వాహనాల డ్రైవరు కొండని ప్రేమ్ రాజ్ మరియు మనోజ్ యాదవ్ గా గుర్తించి వాహనాలను పోలీస్ స్టేషన్ కు తరలించినట్లు తెలిపారు ఎలాంటి ప్రభుత్వ అనుమతులు లేకుండా మట్టి గాని ఇసుక గాని రవాణా చేసినచో కఠిన మైన చర్యలు విధించబడతాయని ఆయన అన్నారు ఇలాంటి అక్రమాలు గమనించిన వారు వెంటనే సమీపంలోని పోలీస్ స్టేషన్కు సమాచారం అందించాలని సిఐ కోరారు



# ఓల్డ్ బోయిన్ పల్లి 119 డివిజన్‌లో అర్బన్ ప్రైమరీ హెల్త్ సెంటర్ ప్రారంభం



**బోయిన్ పల్లి, ఫిబ్రవరి 10.(ప్రజా జ్యోతి):** ఓల్డ్ బోయిన్ పల్లి 119 డివిజన్ పరిధిలోని హస్మత్‌పేట్ మోడల్ మార్కెట్ సెంటర్‌లో నూతనంగా ఏర్పాటు చేసిన అర్బన్ ప్రైమరీ హెల్త్ సెంటర్‌ను డివిజన్ హ్యాట్రిక్ కార్పొరేటర్ ముద్దం నరసింహ యాదవ్ శుభారంభం చేశారు. ఈ కార్యక్రమంలో బీఆర్ఎస్ పార్టీ సీనియర్ నాయకులు బుర్రి యాదగిరి, శ్రీనివాస్ రెడ్డి, మల్లేష్ యాదవ్ పాల్గొని హెల్త్ సెంటర్ సేవలు ప్రజలకు సద్వినియోగం కావాలని ఆకాంక్షించారు. అలాగే మెడికల్ ఆఫీసర్ డా. ఎలిజా కెన్నెడీ, ఫార్మసీ ఆఫీసర్ కె. ప్రభంధం, ల్యాబ్ టెక్నీషియన్ కె. కీర్తి, అకౌంటెంట్ సునీల్, ఏఎన్ఎంలు సరిత, స్రవంతి, సంధ్యా రాణి, జ్యోతి, మంజులతో పాటు ఆశ వర్కర్లు ఈ కార్యక్రమంలో పాల్గొన్నారు. నూతనంగా ప్రారంభించిన అర్బన్ ప్రైమరీ హెల్త్ సెంటర్ ద్వారా స్థానిక ప్రజలకు మెరుగైన వైద్య సేవలు అందుబాటులోకి రావడం ఆనందకరమని కార్పొరేటర్ పేర్కొన్నారు.

# ఘనంగా మాసబ్ ట్యాంక్ ప్రభుత్వ పాలిటెక్నిక్ కళాశాలలో సివిల్ ఇంజనీరింగ్ విద్యార్థుల ఫేర్వెల్ పార్టీ



**, ఫిబ్రవరి 10.(ప్రజా జ్యోతి):** మాసబ్ ట్యాంక్ ప్రభుత్వ పాలిటెక్నిక్ కళాశాలలో ఈరోజు సివిల్ ఇంజనీరింగ్ విద్యార్థుల ఫేర్వెల్ పార్టీ మరియు వెల్కం పార్టీ చాలా ఘనంగా జరిగింది . ఈ యొక్క ఫేర్వెల్ పార్టీకి తెలంగాణ ఉద్యమకారుడు మరియు టీజీవో హైదరాబాద్ జిల్లా అధ్యక్షులు ఎం. బి. కృష్ణ యాదవ్ గారు హాజరై విద్యార్థులను ఉద్దేశించి మాట్లాడారు. విద్యార్థుల యొక్క భవిష్యత్తు బంగారంలా ఉండాలని సివిల్ ఇంజనీరింగ్ చేసిన విద్యార్థులకు హైదరాబాదులో చాలా అవకాశాలు ఉన్నాయి అని చెప్పారు. ఫ్యూచర్ సిటీలో కూడా వాళ్లకు ఉద్యోగ అవకాశాలు ఉన్నాయని ఈ అవకాశాలను విద్యార్థులు అందిపుచ్చుకోవాలని సూచించారు. విద్యార్థులు తల్లిదండ్రులను, గురువులను గౌరవించాలని చెప్పారు. తాను కూడా మాసబ్ ట్యాంక్ పాలిటెక్నిక్ పూర్వ విద్యార్థిని విద్యార్థుల కరతాల ధ్వనుల మధ్య చెప్పారు. ఈ యొక్క కార్యక్రమంలో కళాశాల ఇంచార్జ్ ఇంచార్జ్ ప్రిన్సిపల్ మరియు సివిల్ ఇంజనీరింగ్ విభాగ అధిపతి అయిన డాక్టర్ సి. వి. వి ప్రసాద్ గారు , సివిల్ ఇంజనీరింగ్ సీనియర్ లెక్చరర్ వీర్ల కృష్ణ గారు, ట్రైనింగ్ ఆఫీసర్ సుదర్శన చారి గారు మరియు వివిధ విభాగాల అధిపతులు సివిల్ ఇంజనీరింగ్ అధ్యాపకులు పాల్గొన్నారు.

# గోగికార్ శివకుమార్ జన్మదినం సందర్భంగా కాప్రాలో సేవా కార్యక్రమాలు..



**కాప్రా, ఫిబ్రవరి 10 (ప్రజాజ్యోతి)**కాప్రా డివిజన్‌కు చెందిన బీఆర్ఎస్ నాయకుడు గోగికార్ శివకుమార్ జన్మదినాన్ని పురస్కరించుకుని డివిజన్ పరిధిలో విస్తృత సేవా కార్యక్రమాలు నిర్వహించారు. గాంధీనగర్‌లో 300 మందికి, కాప్రా ఎమ్మార్వో కార్యాలయం సమీపంలో 400 మందికి, వంపుగూడ కాలనీ కమ్యూనిటీ హాల్‌లో 300 మందికి చీరలు పంపిణీ చేశారు. ఈ కార్యక్రమాలకు ప్రజల నుంచి విశేష స్పందన లభించింది. కార్యక్రమాల్లో మాజీ కార్పొరేటర్ కొత్త రామారావు, స్టేట్ డైనమిక్ లీడర్ సోమశేఖర్ రెడ్డి, కాప్రా డివిజన్ అధ్యక్షుడు నవీన్ గౌడ్, ఉప్పల్ మైనారిటీ లీడర్ బద్రుద్దీన్, టీఆర్ఎస్ నాయకుడు రాగి ఎట్లా కృష్ణ (కిట్టు) తదితరులు పాల్గొన్నారు. ఈ సందర్భంగా గోగికార్ శివకుమార్ మాట్లాడుతూ, జన్మదినాన్ని ప్రజలకు ఉపయోగపడే సేవా కార్యక్రమాల రూపంలో జరుపుకోవడం ఆనందంగా ఉందని, భవిష్యత్తులో కూడా కాప్రా ప్రజల కోసం నిరంతరం సేవ చేస్తానని తెలిపారు.

## 304 వాహనాలు ఆన్‌లైన్ వేలానికి సిద్ధం

**శేరిలింగంపల్లి,ఫిబ్రవరి 10 (ప్రజాజ్యోతి):** సైబరాబాద్ పోలీస్ కమీషనరేట్ పరిధిలోని మోయినాబాద్ పోలీస్ స్టేషన్ ప్రాంగణం, బౌరంపేట్ లోని వివిధ కంపెనీల మోడళ్ల కు చెందిన మొత్తం 304 వదిలివేసిన వాహనాలను ఆన్‌లైన్ వేలం ద్వారా విక్రయించేందుకు ప్రతిపాదించినట్లు సైబరాబాద్ ఎంటీఓ - ×× ఎన్. వీరలింగం వెల్లడించారు . సైబరాబాద్ (మెట్రోపాలిటన్ ఏరియా) పోలీస్ యాక్ట్--2004 సెక్షన్ 6(2), 7తో పాటు హైదరాబాద్ సిటీ పోలీస్ యాక్ట్ సెక్షన్లు 39, 40, 41 ప్రకారం ఈ వాహనాలను వేలం వేయడానికి అధికారాలు ఉన్నాయని ఆయన పేర్కొన్నారు. వాహనాలపై యాజమాన్య హక్కు లేదా ఇతర అభ్యంతరాలు ఉన్నవారు ఈ ప్రకటన వెలువడిన తేదీ నుంచి ఆరు నెలల లోపు సైబరాబాద్ పోలీస్ కమిషనర్‌కు దరఖాస్తు చేసి తమ వాహనాలను స్వాధీనం చేసుకోవాలని సూచించారు. నిర్దిష్ట గడువులోగా ఎవరూ దావా చేయనట్లయితే, యజవాని లేని వాహనాలను పబ్లిక్ ఆన్‌లైన్ వేలం ద్వారా విక్రయిస్తామని స్పష్టం చేశారు. మోయినాబాద్ స్టేషన్‌లో ఉన్న వాహనాల వివరాలు ఎన్. వీరలింగం, ఎమ్‌టీఓ--××, రిజర్వ్ ఇన్‌స్పెక్టర్ ఆఫ్ పోలీస్ (సెల్: 8712663357) పర్యవేక్షణలో అందుబాటులో ఉన్నాయని తెలిపారు. పూర్తి వివరాలు సైబరాబాద్ పోలీస్ అధికారిక వెబ్‌సైట్‌లో కూడా పొందవచ్చని పేర్కొన్నారు.

## కుషాయిగూడలో యువతి అదృశ్యం -- కేసు నమోదు..



**కుషాయిగూడ, ఫిబ్రవరి 9 (ప్రజాజ్యోతి)** కుషాయిగూడ పోలీస్ స్టేషన్ పరిధిలో ఓ యువతి అదృశ్యమైన ఘటన కలకలం రేపింది. పోలీసుల వివరాల ప్రకారం, ఇంద్రానగర్, హెచ్‌బి కాలనీ, మౌలాలి నివాసి రేణుక ఇచ్చిన ఫిర్యాదు మేరకు ఆమె కుమార్తె ఎస్. పావని (19) అదృశ్యమైంది. ఫిబ్రవరి 9న ఉదయం 8 గంటలకు ఉద్యోగానికి వెళ్లిన పావని, సాయంత్రం 6 గంటలకు తల్లికి ఫోన్ చేసి ఆలస్యంగా వస్తున్నానని తెలిపింది. రాత్రి 8 గంటలకు మరోసారి కాల్ చేసి తాను బస్‌స్టాప్‌లో ఉన్నానని, త్వరలో ఇంటికి చేరుకుంటానని చెప్పింది. అనంతరం మళ్లీ సంప్రదించగా ఆమె మొబైల్ ఫోన్ స్విచ్ ఆఫ్ అయింది. ఆమె కోసం అన్ని సంబంధిత ప్రాంతాల్లో వెతికినప్పటికీ ఎలాంటి ఆచూకీ లభించకపోవడంతో, తల్లి రేణుక పోలీసులకు ఫిర్యాదు చేశారు. ఫిర్యాదు ఆధారంగా కేసు నమోదు చేసుకున్న పోలీసులు దర్యాప్తు చేపట్టారు.

## కెపిహెచ్బి 9వ పేస్ లోని పార్కును త్వరగా పూర్తి చేసి ప్రజలకు అందుబాటులోకి తీసుకురావాలి



**కూకట్ పల్లి, ఫిబ్రవరి 10 (ప్రజా జ్యోతి) :** కూకట్ పల్లి నియోజకవర్గ కెపి హెచ్బి డివిజన్ తొమ్మిదవ ఫేస్ లో గల పార్క్ లో జరుగుతున్న పనులనుమంగళవారం కూకట్ పల్లి ఎమ్మెల్యే మాధవరం కృష్ణారావు, కార్పొరేటర్ మందడి శ్రీనివాసరావు తో కలిసి పరిశీలించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ప్రజలకు ఉపయోగపడే విధంగా ఆనాటి ముఖ్యమంత్రి కేసీఆర్, పురపాలక శాఖ మంత్రి కేటీఆర్ నాయకత్వంలోనే పార్కు నిర్మాణానికి పనులు ప్రారంభించామని, కేపి హెచ్బి డివిజన్ లో అనేక అభివృద్ధి కార్యక్రమాలు నిర్వహించుకున్నామని అన్నారు. నేడు ఈ పార్కు కూడా పూర్తయితే ప్రజలకు ఎంతో ఉపయోగపడుతుందని అన్నారు. త్వరగా పార్క్ పనులను పూర్తి చేసి ప్రజలకు అందుబాటులోకి తీసుకురావాలని అధికారులకు సూచించారు. కార్యక్రమంలో అధికారులు హెచ్ఎండిఏ, డి ఈ జీవన్ రెడ్డి, ఆర్కిటెక్ సౌజన్య, ఏ ఈ రాజీవ్, డివిజన్ అధ్యక్షుడు కృష్ణారెడ్డి, రాజేష్, పాతూరి గోపి, గంగూరి శ్రీనివాస రావు, హనుమంత రావు, రాంగోపాల్, దాశరథి, చందన శ్రీనివాస రావు, వైబిజి నాయుడు, బుచ్చిరెడ్డి, బిఆర్ఎస్ నాయకులు, కార్యకర్తలు, అసోసియేషన్ సభ్యులు, కాలనీవాసులు పాల్గొన్నారు..

# సేవా భారతి ఆర్ఎస్ఎస్ ఆధ్వర్యంలో ఉచిత మెడికల్ క్యాంప్

### -డాక్టర్ మనోచరణ్ దూబే బేరి రామచంద్ర యాదవ్

**శేరిలింగంపల్లి,ఫిబ్రవరి 10 (ప్రజాజ్యోతి):** సేవా భారతి ఆర్ఎస్ఎస్ అనుబంధ సంస్థ ఆధ్వర్యంలో శేరిలింగంపల్లి గచ్చిబౌలి డివిజన్ నేతాజీ నగర్ లో ఉచిత మెడికల్ క్యాంప్ నిర్వహించటం జరిగింది. ఆర్ఎస్ సంస్థ అయిన సేవా భారతి ఆధ్వర్యంలో జరిగిన ఉచిత మెడికల్ క్యాంప్ లో డాక్టర్లు,సిస్టర్స్ హాస్పిటల్స్ సిబ్బంది తో సహా నేతాజీ నగర్ కాలనీలో ఉచిత మెడికల్ క్యాంప్ ఏర్పాటు చేశారు కాలనీ అధ్యక్షులు బేరి రామచంద్ర యాదవ్ ఉపాధ్యక్షులు రాయుడు నరసింహులు పెద్దల సహకారం తో ఎల్లమ్మ టెంపుల్ వద్ద రోజంతా ఉచిత మెడికల్ క్యాంపు నిర్వహణ చేయడం జరిగింది ఉచితంగా మందులు కూడా వితరణ చేయడం జరిగింది పేదలకు ఇది మంచి సౌకర్యంగా ఉందని నిర్వాహకులు మరియు డాక్టర్లు పెద్దలు కూడా చెప్పడం జరిగింది సుమారుగా 200 మంది ప్రజలు పాల్గొని బ్లడ్ టెస్ట్ బిపి టెస్ట్ చేయించు కోవడమే గాకుండా ఉచితంగా మెడిసిన్స్ మందులు కూడా ఇవ్వడం జరిగింది ఈ కార్యక్రమంలో నేతాజీ నగర్ కాలనీవాసులే కాకుండా చుట్టుపక్కల ప్రాంతాల వాళ్ళు గోపి నగర్ ప్రశాంత్ నగర్ డాక్టర్స్ కాలనీ వాళ్లు కూడా వచ్చి రక్త పరీక్షలు బీపీ పరీక్షలు చేయించుకోవడం జరిగింది. ఇటువంటి కార్యక్రమాలు ఇకముందు కూడా జరగాలని చుట్టుపక్కల బస్తీ వాళ్లు కూడా ఎదురుచూస్తున్నారని పెద్దలు పేర్కొనడం జరిగింది నలుగురు డాక్టర్లు పాల్గొని ఆరోగ్య పరీక్షలు కూడా హెల్త్ పరంగా జాగ్రత్తలు గురించి చెప్పడమే కాకుండా ఎక్కువ మోతాదులో అనారోగ్యంతో ఉన్నవాళ్లకు హాస్పిటల్ కి వచ్చి చికిత్స చేయించుకోవాలని డాక్టర్లు మరియు సిస్టర్స్ ,ల్యాబ్ అసిస్టెంట్లు సలహా ఇవ్వడం జరిగింది. ఎల్లమ్మ పోచమ్మ దేవాలయ ప్రాంగణంలో మెడికల్ క్యాంప్ కార్యక్రమంలో కాలనీ అధ్యక్షులు బేరి రామచంద్ర యాదవ్, ఉపాధ్యక్షులు రాయుడు ఉపాధ్యక్షులు నరసింహ,కృష్ణ ముదిరాజ్ ముకుంద రెడ్డి, ఆర్కే సాయన్న ముదిరాజ్, పెద్దలందరూ పాల్గొన్నారు. పెద్ద ఎత్తున మహిళలు యువత రక్త పరీక్ష బీపీ పరీక్ష ఉచిత మందులు తీసుకొని కార్యక్రమంలో పాల్గొని కార్యక్రమాన్ని విజయవంతంగా ముగించారు. మెడికల్ క్యాంప్ నిర్వహించిన ఆర్ఎస్ఎస్ అనుబంధ సంస్థ సేవా భారతీయ



యాజమాన్యానికి డాక్టర్లకు డాక్టర్ మనోజ్ చరణ్ ధూపే: డాక్టర్ మనోచరణ్ (బేరియాట్రిక్ సర్జన్ ఉ లేజర్ కోలో(ప్రొక్టాలజిస్ట్) మేనేజింగ్ డైరెక్టర్ వెస్టిన్ హాస్పిటల్‌రి డాక్టర్ మనోజ్ చరణ్ ధూపే: గజానంద్ దుబే,ఆర్కే సాయన్న ముదిరాజ్,మండల కృష్ణ ముదిరాజ్, మరియు నేతాజీ నగర్ వెల్ఫేర్ అసోసియేషన్ సభ్యులు నేతాజీ నగర్ కాలనీ పెద్దలు మహిళా సోదరులు యోజన నాయకులు పెద్ద ఎత్తున పాల్గొన్నారు సిస్టర్స్ నిర్వహించిన అందరికీ ధన్యవాదాలు తెలిపారు.

# ఎన్నికల హామీని కార్యరూపం దాల్చించిన గ్రామ సర్పంచ్

### -రెడ్డిపల్లి గ్రామ సర్పంచ్ శాపురం రాజు మాణిక్యం పుణ్యవతి తల్లి దీవెన పథకం" కింద ?11,000/- ఆర్థిక సహాయం



**మొయినాబాద్ ఫిబ్రవరి 10 ( ప్రజా జ్యోతి)** ఎన్నికల సమయంలో ఇచ్చిన హామీని మాటలకే పరిమితం చేయకుండా కార్యాచరణలో చూపించారు. సర్పంచ్‌గా గెలిచిన వెంటనే గ్రామంలో పుట్టే ప్రతి ఆడ, మగ శిశువుకు తన తల్లి జ్ఞాపకార్థం ప్రారంభించిన "పుణ్యవతి తల్లి దీవెన పథకం" కింద ?11,000/- ఆర్థిక సహాయం అందజేస్తానని ప్రకటించారు. భగవంతుని ఆశీస్సులతో 26-01-2026 రోజున సర్పంచ్ శాపురం రాజుకు తల్లి రూపంలో ఒక పాప పుట్టడం జరిగింది. ఈ శుభ సందర్భంగా, తన మాటకు నిలబడి, పథకం అమలును మొదటిసారిగా ప్రారంభించారు. ఈ పథకం కింద తొలి లబ్ధిదారులుగా శ్రీ షాపురం ప్రత్యూష రాజు (మాణిక్యం) దంపతులకు ?11,000/- నగదు సహాయాన్ని అందజేశారు. ఈ సందర్భంగా సర్పంచ్ శాపురం రాజు మాట్లాడుతూ, గ్రామాభివృద్ధితో పాటు సామాజిక బాధ్యతను కూడా నిర్వర్తించడమే తన లక్ష్యమని తెలిపారు. ప్రజలకు ఇచ్చిన హామీలు తప్పకుండా అమలు చేస్తానని, ముఖ్యంగా మహిళలు, పిల్లల సంక్షేమానికి అధిక ప్రాధాన్యం ఇస్తానని అన్నారు. గ్రామ ప్రజలు సర్పంచ్ చర్యను హర్షిస్తూ, ఎన్నికల హామీలను నిబద్ధతతో అమలు చేస్తున్న నాయకుడిగా ఆయనను అభినందించారు. ఈ పథకం భవిష్యత్తులో రెడ్డిపల్లి గ్రామానికి ఆదర్శంగా నిలుస్తుందని గ్రామస్తులు అభిప్రాయపడ్డారు.

## రాష్ట్రంలో క్షీణిస్తున్న లా అండ్ ఆర్డర్‌పై కాంగ్రెస్ ప్రభుత్వానికి వ్యతిరేకంగా నిరసన

**బోయిన్‌పల్లి, ఫిబ్రవరి 10 (ప్రజా జ్యోతి):** రాష్ట్రంలో కాంగ్రెస్ పార్టీ పాలనలో లా అండ్ ఆర్డర్ పూర్తిగా విఫలమైందని ఆరోపిస్తూ, పోలీస్ శాఖ నిర్లక్ష్యానికి బాధ్యత వహించాలని డీజీపీపై బీజేపీ నాయకులు తీవ్ర నిరసన వ్యక్తం చేశారు. ఈ మేరకు డీజీపీ కార్యాలయం ముందు ఆందోళన కార్యక్రమం నిర్వహించారు. ఈ నిరసన కార్యక్రమంలో మహంకాళి జిల్లా ప్రధాన కార్యదర్శి సారంగపాణి, రాష్ట్ర ఈసీ సభ్యులు భానుక మల్లికార్జున్ పాల్గొని మాట్లాడారు. రాష్ట్రంలో నేరాలు విపరీతంగా పెరుగుతున్నా ప్రభుత్వం, పోలీస్ శాఖ స్పందించకపోవడం ప్రజల భద్రతకు తీవ్ర ప్రమాదంగా మారిందని వారు విమర్శించారు. అలాగే మక్తల్‌లో బీజేపీ కౌన్సిలర్ అభ్యర్థి ఎరుకల మహదేవప్ప మృతికి కారణమైన వారిపై కఠిన చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేశారు. మక్తల్‌లో గిరిజన బిడ్డ మృతికి బాధ్యులైన ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి, మంత్రి వాకిటి శ్రీహరిపై చర్యలు తీసుకోవాలని, వాకిటి శ్రీహరిని వెంటనే అరెస్ట్ చేసి మంత్రివర్గం నుంచి సస్పెండ్ చేయాలని డిమాండ్ చేశారు. ంఈ కార్యక్రమంలో బి. ఎన్. శ్రీనివాస్, నాగభూషణం, తోపి



శంకర్ తదితర నాయకులు పాల్గొని కాంగ్రెస్ ప్రభుత్వానికి వ్యతిరేకంగా నినాదాలు చేశారు. వెంటనే రాష్ట్రంలో లా అండ్ ఆర్డర్ పరిస్థితిని మెరుగుపర్చాలని, ప్రజలకు పూర్తి స్థాయి భద్రత కల్పించాలని వారు ప్రభుత్వాన్ని కోరారు.

## దేశవ్యాప్తంగా కార్మికులకు వ్యతిరేకంగా తెచ్చిన చట్టాలను వెనక్కు తీసుకోవాలి

### -బిఆర్ టియు రాష్ట్ర కార్మిక నాయకుడు శ్రమశక్తి అవార్డు గ్రహీత రవి

**కూకట్ పల్లి, ఫిబ్రవరి 10 (ప్రజా జ్యోతి) :** కార్మికులకు వ్యతిరేకంగా తెచ్చిన చట్టాలను కేంద్ర ప్రభుత్వం వెంటనే వెనక్కి తీసుకోవాలని బిఆర్ టియు రాష్ట్ర కార్మిక నాయకుడు శ్రమశక్తి అవార్డు గ్రహీత రవి అన్నారు. కేంద్ర ప్రభుత్వం తెచ్చిన కార్మికుల చట్టాలు 44, చట్టాలు 29 చట్టాలు నాలుగు భాగాలుగా చెయ్యాలని, నూతన జీవో తీసుకురావాలని ప్రయత్నం చేస్తుందని సార్వత్రిక సమ్మెను విజయవంతం చేయాలని, బి ఆర్ టియు రాష్ట్ర కార్మిక నాయకుడు శ్రమశక్తి అవార్డు గ్రహీత రవి ఆధ్వర్యంలో సోమవారం బాలనగర్ సిపిఐ, సిపిఎం, ఎఐటియుసి, ఐఎన్ టియుసి, నాయకులు కార్మికులు బాలానగర్ నర్సాపూర్ చౌరస్తాలో బహిరంగ సభ నిర్వహించి ఈ సమ్మెను విజయవంతం చేయాలని కార్మిక నాయకులు కోరారు. ఈ సందర్భంగా బిఆర్ టియు రాష్ట్రకార్మిక నాయకుడు శ్రమశక్తి అవార్డు గ్రహీత రవి మాట్లాడుతూ కార్మికుల హక్కుల సాధనకు జరుగుతున్న జాతీయ సమ్మెలో ప్రతీ కార్మికుడు బాధ్యతగా పాల్గొని జయప్రదం చేయాలన్నారు. కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాల కార్మిక వ్యతిరేక విధానాలకు నిరసనగా ఈ సమ్మె కీలకమని తెలిపారు. కార్మికవర్గం ఐక్యంగా ముందుకు సాగితేనే హక్కులు సాధ్యమవుతాయని తెలిపారు. ఈ కార్యక్రమంలో అనిల్, సుదర్శన్, జగన్, కిరణ్, తదితరులు పాల్గొన్నారు.



# పోరాటాల నుంచే కార్మిక చట్టాలు -- లేబర్ కోడ్లకు వ్యతిరేకంగా ఫిబ్రవరి 12 సమ్మెను జయప్రదం చేయాలి.



**నాచారం, ఫిబ్రవరి 10 (ప్రజాజ్యోతి)** ఉద్యమాలు, పోరాటాల ద్వారానే కార్మిక హక్కులు, చట్టాలు సాధ్యమయ్యాయని సీఐటీయూ రాష్ట్ర ఉపాధ్యక్షులు ఎస్. వీరయ్య అన్నారు. ఫిబ్రవరి 12న జరగనున్న దేశవ్యాప్త సార్వత్రిక సమ్మెకు పిలుపునిస్తూ నాచారం చౌరస్తాలో నిర్వహించిన కార్మిక సదస్సులో ఆయన ముఖ్య అతిథిగా పాల్గొని ప్రసంగించారు. కార్మికుల రక్తత్యాగాలతో సాధించిన 29 కార్మిక చట్టాలను కార్పొరేట్ లాభాల కోసం రద్దు చేయడం ప్రజాస్వామ్య విరుద్ధమని ఆయన విమర్శించారు. నాలుగు లేబర్ కోడ్లు అమలైతే ఉద్యోగ భద్రత, ట్రేడ్ యూనియన్ హక్కులు తీవ్రంగా దెబ్బతింటాయని హెచ్చరించారు. పర్మినెంట్ ఉద్యోగాలను తొలగించి కాంట్రాక్ట్, ఫిక్స్‌డ్ టర్మ్ ఉపాధిని శాశ్వతం చేయాలన్న ప్రభుత్వ విధానం కార్మిక వర్గాన్ని ఆధునిక బానిసత్వంలోకి నెట్టే ప్రమాదం ఉందన్నారు. ఏఐటీఈయూసీ రాష్ట్ర నాయకులు వి. ఎస్. బోసు, ఐఎన్టీయూసీ మేడ్చల్ జిల్లా అధ్యక్షుడు ప్రకాష్ రెడ్డి, బీఆర్‌టీయూ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి మారయ్యలు మాట్లాడుతూ కేంద్ర ప్రభుత్వ కార్మిక, రైతు వ్యతిరేక విధానాలను తీవ్రంగా ఖండించారు. లేబర్ కోడ్లు తదితర ప్రజావ్యతిరేక నిర్ణయాలను వెనక్కి తీసుకునే వరకు పోరాటం కొనసాగుతుందని స్పష్టం చేశారు. ఫిబ్రవరి 12న జరగనున్న దేశవ్యాప్త సార్వత్రిక సమ్మెలో కార్మికులు పెద్ద సంఖ్యలో పాల్గొని విజయవంతం చేయాలని సదస్సు పిలుపునిచ్చింది. ఈ కార్యక్రమంలో వివిధ కార్మిక సంఘాల నాయకులు, పరిశ్రమల కార్మికులు భారీగా హాజరయ్యారు.



# రేగడి ఘనపూర్‌ను ఆదర్శగ్రామంగా తీర్చిదిద్దుతా

**- గ్రామ సర్పంచ్ తిప్పని మాధవి రాంరెడ్డి**

**- రూ. 40 లక్షల అభివృద్ధి పనులకు శ్రీకారం**



**చేవెళ్ల, ఫిబ్రవరి 10 (ప్రజా జ్యోతి):** రేగడి ఘనపూర్ గ్రామ పంచాయతీని ఆదర్శ గ్రామంగా తీర్చిదిద్దడమే తమ లక్ష్యమని సర్పంచ్ మాధవి రాంరెడ్డి తెలిపారు. మంగళవారం గ్రామంలోని వడ్డెర బస్తీలో చేవెళ్ల శాసనసభ్యులు కాలే యాదయ్య సహకారంతో రూ. 10 లక్షల వ్యయంతో సీసీ రోడ్డు నిర్మాణ పనులను ప్రారంభించారు. అదేవిధంగా గ్రామ పంచాయతీ నిధులతో వడ్డెర బస్తీలో అండర్ గ్రౌండ్ డ్రైనేజీ పనులకు కూడా శ్రీకారం చుట్టారు. రేగడి ఘనపూర్ గ్రామ పంచాయతీ అభివృద్ధి కోసం హెచ్ఎండిఏ నిధుల నుంచి సీసీ రోడ్ల నిర్మాణానికి రూ. 30 లక్షలు మంజూరు చేసినందుకు ఎమ్మెల్యే కాలే యాదయ్యకు గ్రామ సర్పంచ్ తిప్పని మాధవి రాంరెడ్డి, ఉప సర్పంచ్ ఈదులపల్లి మహేశ్వరి రాములు, గ్రామ పంచాయతీ సభ్యులు మరియు గ్రామస్థులు ప్రత్యేక కృతజ్ఞతలు తెలిపారు. ఈ సందర్భంగా సర్పంచ్ మాట్లాడుతూ.. గ్రామ అభివృద్ధికి నిరంతరం కృషి చేస్తామని స్పష్టం చేశారు. గ్రామాన్ని అన్ని విధాలుగా అభివృద్ధి చేసి ఆదర్శవంతమైన పంచాయతీగా తీర్చిదిద్దుతామని అన్నారు. ఈ కార్యక్రమంలో గ్రామస్తులు పాల్గొన్నారు.

# ఒక్కక్షణం అజాగ్రత్త జీవితాంతం విషాదం

**- నిర్లక్ష్యాన్ని వీడండి నిబంధనలు పాటించండి: సైబరాబాద్ పోలీస్**



**శేరిలింగంపల్లి, ఫిబ్రవరి 10 (ప్రజాజ్యోతి):** ప్రతీ రోజు మీరు ఇంటి నుంచి బయటకు వెళ్లేటప్పుడు... ఎవరో ఒకరు జాగ్రత్తగా వెళ్లండి అంటారు. ఆ మాటలో వారికి మీరు సురక్షితంగా ఇంటికి తిరిగి రావాలనే ఆతృత ఉంది. కానీ రోడ్డుపై ఒక చిన్న అజాగ్రత్త... ఆ ఎదురుచూపును శాశ్వత విషాదంగా మార్చేస్తుంది. రోడ్డు ప్రమాదం అనేది కేవలం దినపత్రికలోని ఒక హెడింగ్ కాదు. అది ఒక తల్లి కన్నీరు, ఒక తండ్రి మౌనం, ఒక చిన్నారి ఎదురు చూపు. రోడ్డు ప్రమాదాలు పెరుగుతున్న నేపథ్యంలో ప్రతీ వాహనదారుడు కచ్చితంగా ట్రాఫిక్ నియమాలను పాటించాలని ట్రాఫిక్ డీసీపీ –× రంజన్ రతన్ కుమార్ తెలిపారు. అధిక వేగం, మద్యం సేవించి వాహనం నడపడం, రాంగ్‌రూట్‌లో ప్రయాణించడం, హెల్మెట్, సీట్ బెల్ట్ లేకపోవడం, సెల్‌ఫోన్ మాట్లాడుతూ... డ్రైవింగ్ చేయడం వంటి కారణాల వల్లే ఎక్కువగా ప్రమాదాలు జరుగుతున్నాయని ఆయన హెచ్చరించారు. చిన్నపాటి అజాగ్రత్త కూడా ప్రాణనష్టానికి దారితీసే ప్రమాదం ఉందన్నారు. మద్యం సేవించి వాహనం నడపడం ప్రాణాంతకమన్నారు. తాగిన మత్తులో డ్రైవింగ్ చేయడం కారణంగా వాహనం నడిపే వారే కాకుండా ఇతరుల ప్రాణాలను ప్రమాదంలో నెట్టిన వారమవుతామన్నారు. రాంగ్‌రూట్‌లో వెళ్లడం, ఓవర్‌టేక్ చేయడం, సిగ్నల్ దాటేయడం అనే చిన్న, ఒక్క తప్పు అజాగ్రత్త మీ సమయాన్ని ఆదా చేయవు... జీవితాన్ని కోల్పోయే ప్రమాదాన్ని పెంచుతాయి. గుర్తుంచుకోండి ప్రమాదం జరిగిన తర్వాత పశ్చాత్తాపం మాత్రమే మిగులుతుంది. కొద్దిదూరమే కదా.. ఏమవుతుందిలే" అనే నిర్లక్ష్యం ఒక్కోసారి ప్రాణాంతకమవుతుందని, రోడ్డుపై నడిచేటప్పుడైనా, వాహనం నడిపేటప్పుడైనా అప్రమత్తంగా ఉండాలని సూచించారు. ద్విచక్ర వాహనదారులు తప్పనిసరిగా హెల్మెట్ ధరించాలని, వెనుక కూర్చునే పిలియన్ రైడర్ కూడా తప్పనిసరిగా హెల్మెట్ ఉపయోగించాలన్నారు. హెవీ వెహికిల్స్, నాలుగు చక్రాల వాహనదారులు సీట్ బెల్ట్ ధరించాలి. కేవలం పోలీసులు ఫైన్లు వేస్తారని భయంతో పాటించాల్సినవి కావని ప్రాణాలను కాపాడే భద్రతా నియమాలని స్పష్టం చేశారు. ముఖ్యంగా పాదచారులు రోడ్డు దాటేటప్పుడు ఏమరుపాటుగా ఉండవద్దు. వేగ పరిమితిని మించకూడదని, మైనర్లు వాహనాలు నడపడం చట్టవిరుద్ధమని, వాహన పత్రాలు లేకుండా ప్రయాణించడం కూడా నేరమని హెచ్చరించారు. ప్రతి వాహనదారుడు లైసెన్స్, రిజిస్ట్రేషన్, బీమా మరియు కాలుష్య నియంత్రణ పత్రాలు ఉంచుకోవాలన్నారు. లేన్ క్రమశిక్షణ పాటించడం ద్వారా ట్రాఫిక్ రద్దీ తగ్గడమే కాకుండా ప్రమాదాలను నివారించవచ్చని తెలిపారు.

# అడ్వకేట్ ప్రొటెక్షన్ యాక్ట్ తక్షణమే అమలు చేయాలి

**- సంగారెడ్డి జిల్లా బార్ అసోసియేషన్ మాజీ అధ్యక్షులు విష్ణువర్ధన్ రెడ్డి**

**- హైకోర్టు వద్ద న్యాయవాదుల నిరసన**



**చేవెళ్ల ఫిబ్రవరి 10(ప్రజా జ్యోతి):** అడ్వకేట్ స్వప్న హత్య ఘటనపై తక్షణ న్యాయం చేయాలని, అడ్వకేట్ ప్రొటెక్షన్ యాక్ట్‌ను వెంటనే అమలు చేయాలని డిమాండ్ చేస్తూ చేవెళ్ల బార్ అసోసియేషన్ న్యాయవాదులు హైకోర్టు వద్ద నిరసన కార్యక్రమం నిర్వహించారు. సంగారెడ్డి బార్ మాజీ అధ్యక్షుడు విష్ణువర్ధన్ రెడ్డి పిలుపు మేరకు మంగళవారం హైకోర్టు వద్ద నిరసన చేపట్టారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ.. కేసును వేగవంతంగా దర్యాప్తు చేసి, హైకోర్టు పర్యవేక్షణలో ప్రత్యేక పబ్లిక్ ప్రాసిక్యూటర్‌ను నియమించాలని, ఫాస్ట్ ట్రాక్ కోర్టు ఏర్పాటు చేయాలని కోరారు. బాధిత కుటుంబానికి తక్షణమే పోలీస్ భద్రత కల్పించాలని, వివాదాస్పద భూములను నిషేధిత జాబితాలో చేర్చాలని డిమాండ్ చేశారు. అలాగే ఈ ఘటనలో నిర్లక్ష్యంగా వ్యవహరించిన అధికారులపై కఠిన చర్యలు తీసుకోవాలని సూచించారు. న్యాయవాదుల భద్రత కోసం అడ్వకేట్ ప్రొటెక్షన్ యాక్ట్‌ను తక్షణమే అమలు చేయడం అత్యవసరమని స్పష్టం చేశారు. ఈ నిరసనలో చేవెళ్ల న్యాయవాదులతో పాటు తెలంగాణ న్యాయవాదుల ఫెడరేషన్ సభ్యులు, బార్ కౌన్సిల్ కంటెస్టింగ్ సభ్యులు, హైకోర్టు న్యాయవాదులు పాల్గొని సంఘీభావం తెలిపారు. న్యాయం జరిగే వరకు తమ పోరాటం కొనసాగుతుందని వారు పేర్కొన్నారు.

# రూ. 15 లక్షల వ్యయంతో నూతన సెవరేజ్ లైన్ పనులను ప్రారంభించిన కార్పొరేటర్ శ్రీనివాసరావు

**కూకట్ పల్లి, ఫిబ్రవరి 10 (ప్రజా జ్యోతి) :** శేరిలింగంపల్లి నియోజకవర్గం, హైదర్ నగర్ డివిజన్ పరిధిలోని ఆదిత్య నగర్ కాలనీ లో రూ. 15 లక్షల రూపాయల అంచనా వ్యయంతో నిర్మిస్తున్న సెవరేజ్ లైన్ పనులను జలమండలి అధికారులు, కాలనీ వాసులతో కలసి కార్పొరేటర్ నార్నె శ్రీనివాస రావు కొబ్బరికాయ కొట్టి పనులను ప్రారంభించారు. ఈ సందర్భంగా కార్పొరేటర్ మాట్లాడుతూ పాత లైన్ చిన్నది అయ్యి, నూతనంగా ఇల్లు నిర్మాణాలు అధికంగా చేపట్టడంతో స్థానిక ప్రజలు ఇబ్బందులకు గురవుతున్నారని పి ఎస్ సి చైర్మన్, శేరిలింగంపల్లి ఎమ్మెల్యే అరెకపూడి గాంధీ సహకారంతో అభివృద్ధి పనులను చేపట్టడం జరిగిందని అన్నారు. ఏ చిన్న సమస్య అయిన నా దృష్టికి వచ్చిన తప్పకుండా పరిష్కరిస్తామని, కాలనీ లలో మౌలిక వసతుల కల్పనకు ప్రథమ ప్రాధాన్యత ఇస్తూ కాలనీలను అన్ని రంగాలలో అభివృద్ధి పథంలో ముందుకు తీసుకు వెళుతు సమస్య రహిత ఆదర్శవంతమైన కాలనీ లు గా తీర్చిదిద్దడమే నా ప్రథమ లక్ష్యం అని, ప్రజలకు స్వచ్ఛమైన, చక్కటి ఆహ్లాదకరమైన వాతావరణం కలిపిస్తామని తెలిపారు. అన్నివేళలా ప్రజలకు అందుబాటులోకి ఉంటానని, మెరుగైన ప్రజా జీవనానికి అన్ని రకాల మౌలిక వసతుల కల్పనకు తనవంతు కృషిచేస్తానని, అదే విధంగా హైదర్ నగర్ డివిజన్ ను అన్నిరంగాలలో అభివృద్ధి చేసి ఆదర్శవంతమైన, అగ్రగామి డివిజన్గా తీర్చిదిద్దుతామని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో జిహెచ్ఎంసి జలమండలి సూపర్వైజర్ నరేంద్ర, కాలనీ అసోసియేషన్



సభ్యులు, కాలనీ వాసులు తదితరులు పాల్గొన్నారు.

## కుషాయిగూడలో నూతన అండర్‌గ్రౌండ్ డ్రైనేజ్ నిర్మాణానికి వినతి



**కాప్రా, ఫిబ్రవరి 10 (ప్రజాజ్యోతి):** కుషాయిగూడలో అనేక వీధుల్లో సుమారు 30 సంవత్సరాల క్రితం ఏర్పాటు చేసిన పాత డ్రైనేజ్ వ్యవస్థ కారణంగా తీవ్ర సమస్యలు తలెత్తుతున్నాయని, వెంటనే నూతన అండర్‌గ్రౌండ్ డ్రైనేజ్ వ్యవస్థను నిర్మించాలని కుషాయిగూడ వెల్ఫేర్ అసోసియేషన్ ప్రతినిధులు కోరారు. ఈ మేరకు అసోసియేషన్ అధ్యక్ష--కార్యదర్శులు సింగిరెడ్డి సోమశేఖర్ రెడ్డి, పనగట్ల చక్రపాణి గౌడ్ ఆధ్వర్యంలో మంత్రి శ్రీధర్ బాబుకి, స్థానిక ఉప్పల్ ఎమ్మెల్యే బండారి లక్ష్మారెడ్డి కి వినతి పత్రం అందజేశారు. పాత డ్రైనేజ్ కారణంగా వీధులు అస్తవ్యస్తంగా మారి ప్రజలు తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నారని వారు వివరించారు. ఈ కార్యక్రమంలో పండాల శివకుమార్ గౌడ్, సప్పిడి శ్రీనివాస్ రెడ్డి, చల్ల ప్రభాకర్, గంప కృష్ణ, యావపురం రవి, వెంకటేశ్వర్లు, కొడకండ్ల యాదయ్య, సల్ల వెంకటేష్, సారా అనిల్ ముదిరాజ్, పండాల గణేష్ గౌడ్, నలచెరువుల జనార్దన్, దయానంద్, ఆంజనేయులు యాదవ్, పులి నరేందర్, అనిల్ యాదవ్, నాగరాజు తదితరులు పాల్గొన్నారు.

## ఆత్మీయ సమ్మేళన కార్యక్రమంలో రాగం నాగేందర్ యాదవ్





**శేరిలింగంపల్లి,ఫిబ్రవరి 10 (ప్రజాజ్యోతి):** శేరిలింగంపల్లి డివిజన్ లో గల సురభి కాలనీలో స్థానిక పేద కుటుంబాలకు చెందిన విద్యార్థులు చదువుకు దూరం కావద్దని సంకల్పంతో వారి బంగారు భవిష్యత్తుకు బాటలు వేస్తూ.. ఉమ్మడి ఆంధ్రప్రదేశ్ తెలంగాణ రాష్ట్ర సోషల్ వెల్ఫేర్ బోర్డు చైర్పర్సన్ రాగం సుజాత నాగేందర్ యాదవ్ తన సొంత ఖర్చులతో నిర్మించినటువంటి ఎంపీపీఎస్ ప్రభుత్వ పాఠశాలలో పాఠశాల బృందం వారి ఆహ్వానానికి ఏర్పాటు చేసిన ఆత్మీయ సమ్మేళన కార్యక్రమానికి శేరిలింగంపల్లి కార్పొరేటర్ రాగం నాగేందర్ యాదవ్ ముఖ్య అతిథులుగా పాల్గొన్నారు. ఈ సందర్భంగా కార్పొరేటర్ రాగం నాగేందర్ యాదవ్ పాఠశాల విద్యార్థుల బంగారు భవిష్యత్తు కొరకు చేసిన కృషి మరువలేనిదని భవిష్యత్తులో రాజకీయంగా ఉన్నతమైన స్థాయికి ఎదగాలని కోరుకుంటున్నట్లు పాఠశాల బృందం తెలిపారు. అనంతరం కార్పొరేటర్ గాని శాలువా కప్పి ఘనంగా సన్మానించారు. ఈ సందర్భంగా కార్పొరేటర్ మాట్లాడుతూ.. పాఠశాలకు తన వంతు సహాయ సహకారాలు ఎల్లప్పుడూ ఉంటాయని.. విద్యార్థులు ఉన్నతమైన చదువులను చదివి భవిష్యత్తులో ఉన్నతమైన స్థానాలను అధిరోహించాలని వారు సూచించారు. ఈ కార్యక్రమంలో హెచ్ఎం పాండురంగా రెడ్డి, అమ్మ ఆదర్శ పాఠశాల చైర్మన్ శ్రీకళ, మాజీ ఎస్ ఎం సీ ఛైర్మెన్ బస్వరాజ్, అశ్రఫ్, మౌనిక, మల్లికాంబ,మహేశ్వరి,మాధవి, పూజిత, విజయ, వనిత, చముండేశ్వరి, రాధిక తదితరులు పాల్గొన్నారు.

# వాణిజ్య వ్యాపారస్తులు జిహెచ్ఎంసి, జీఎస్టీ, ఆహార భద్రత అనుమతులు తప్పనిసరిగా కలిగి ఉండాలి

**-చట్టవిరుద్ధ కార్యకలాపాలు చేపడితే కఠిన చర్యలు తప్పవు**
**-ఫుట్‌పాతులను ఆక్రమించి వ్యాపారాలు కొనసాగించొద్దు**
**-కూకట్‌పల్లి సీఐ కెవి సుబ్బారావు**



**కూకట్ పల్లి, ఫిబ్రవరి 10 (ప్రజా జ్యోతి) :**కూకట్ పల్లి పోలీస్ స్టేషన్ పరిధిలో గల దుకాణాలు, సంస్థల యజమానులతో మంగళవారం సీఐ సుబ్బారావు సమావేశం నిర్వహించి పలు సూచనలు చేశారు. అనంతరం సీఐ సుబ్బారావు మాట్లాడుతూ అన్ని సంస్థలు తమ వ్యాపారాలను అనుమతించబడిన సమయ పరిమితులలోపు ఖచ్చితంగా మూసివేయాలని, యజమానులు తప్పనిసరిగా జిహెచ్ఎంసి అనుమతి, వాణిజ్య లైసెన్స్, జిఎస్టి రిజిస్ట్రేషన్, కార్మిక లైసెన్స్, ఆహార భద్రత లైసెన్సులను కలిగి ఉండాలని అన్నారు. ప్రవేశ, నిష్క్రమణ పని ప్రాంతాలను కవర్ చేసే సీసీటీవీ కెమెరాలను ఏర్పాటు చేయాలని, ఫుటేజ్ యొక్క సరైన పనితీరు, భద్రతను నిర్ధారించాలని అన్నారు. ఎటువంటి చట్టవిరుద్ధ కార్యకలాపాలు, ప్రజా ఇబ్బంది, జూదం అనుమతించవద్దని యజమానులను హెచ్చరించారు. వ్యాపార ప్రయోజనాల కోసం ఫుట్‌పాత్‌లు, రోడ్లు లేదా ఏదైనా బహిరంగ ప్రదేశాలను ఆక్రమించవద్దని యజమానులకు సూచించారు. ఏవైనా ఉల్లంఘనలు గమనించినట్లయితే, చట్టం ప్రకారం కఠినమైన చట్టపరమైన చర్యలు తీసుకుంటామని స్పష్టం చేశారు. ఇలాంటి సంఘటనలు పునరావృతమైతే, లేదా ఉల్లంఘనల విషయంలో, ట్రేడ్ లైసెన్స్, జీఎస్టీ రిజిస్ట్రేషన్, ఇతర చట్టబద్ధమైన లైసెన్స్‌లను రద్దు చేయడానికి అవసరమైన ప్రతిపాదనలను సంబంధిత విభాగాలకు పంపుతామని తెలిపారు. ముఖ్యంగా ఫుట్‌పాత్‌లపై వ్యాపారాలను కొనసాగించరాదని, ఒకవేళ కొనసాగిస్తే సంబంధిత అధికారుల ద్వారా అటువంటి దుకాణాలను తొలగిస్తామని కూడా హెచ్చరించారు.

# నేడే చేవెళ్ల మున్సిపల్ పోలింగ్

**- కట్టుదిట్టమైన ఏర్పాట్లు చేసిన పోలీసులు**
**- సామాగ్రితో పోలింగ్ కేంద్రాలకు తరలిన సిబ్బంది**



**చేవెళ్ల ఫిబ్రవరి 10(ప్రజా జ్యోతి):**చేవెళ్ల మున్సిపల్ ఎన్నికలకు అధికారులు సర్వం సిద్ధం చేశారు. మొత్తం 18 వార్డుల్లో ఎన్నికలు జరుగుతుండగా, 37 పోలింగ్ కేంద్రాలను అధికారులు ఏర్పాటు చేశారు. మున్సిపాలిటీలో మొత్తం 25,371 మంది ఓటర్లు ఉన్నారు. వీరిలో 12,579 మంది పురుషులు, 12,791 మంది మహిళా ఓటర్లు ఉన్నట్లు అధికారులు తెలిపారు. ఎన్నికల నిర్వహణ కోసం 7 మంది రిటర్నింగ్ అధికారులు, 7 మంది అసిస్టెంట్ రిటర్నింగ్ అధికారులు 4 మంది జోన్ అధికారులు, 5 మంది రూట్ అధికారులు విధుల్లో ఉంటారు. అదనంగా పిఓలు, ఏపిఓలు, ఓపిఓ లు రిజర్వ్ సిబ్బందితో కలిపి మొత్తం 205 మంది ఎన్నికల సిబ్బంది సేవలు అందిస్తున్నారు. భద్రతా దృష్ట్యా సుమారు 200 మంది పోలీసు సిబ్బందిని మోహరించారు. మొత్తం పోలింగ్ స్టేషన్లలో 25 స్టేషన్లను సెన్సిటివ్ మరియు హైపర్ సెన్సిటివ్‌గా గుర్తించి ప్రత్యేక నిఘా ఏర్పాటు చేశారు. ఒక ప్రత్యేక అధికారిని నియమించగా, సిబ్బంది రవాణా కోసం 8 బస్సులు సిద్ధం చేశారు. అన్ని 37 పోలింగ్ కేంద్రాల్లో వెబ్‌కాస్టింగ్ సదుపాయం కల్పించారు. టెంట్ బారికేడింగ్ ఏర్పాటు చేయడంతో పాటు ఫ్యాన్లు, లైటింగ్, దివ్యాంగుల కోసం ర్యాంపులు వంటి మౌలిక సదుపాయాలు ఏర్పాటు చేశారు. పోలింగ్ కేంద్రాల వద్ద సిబ్బందికి ఆహారం, తాగునీటి సదుపాయాలు కల్పించగా, 10 మంది మైక్రో అబ్జర్వర్లను కూడా నియమించారు. ఎలాంటి అవాంఛనీయ సంఘటనలు జరగకుండా అన్ని చర్యలు తీసుకున్నామని, ఎన్నికలు సజావుగా జరిగేలా అధికారులు అన్ని చర్యలు చేపట్టామని వెల్లడించారు.

# కార్మిక వర్గానికి వ్యతిరేకంగా తెచ్చిన నాలుగు లేబర్ కోడ్ లను రద్దు చేయాలి




**- దత్తు నాయక్ ఏఐటియుసి రాష్ట్ర కౌన్సిల్ సభ్యులు**

**మహేశ్వరం, ఫిబ్రవరి 10,(ప్రజా జ్యోతి)** మహేశ్వర మండలం మంఖల్ పారిశ్రామిక ప్రాంతం లో అఖిల భారత సార్వత్రిక సమ్మె ఫిబ్రవరి 12న జయప్రదం చేయాలని కార్మికులతో ర్యాలీ, గేట్ మీటింగ్ నిర్వహించడం జరిగింది. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా ఏఐటియుసి రాష్ట్ర కౌన్సిల్ సభ్యులు బి.దత్తు నాయక్ హాజరై మాట్లాడుతూ కార్మిక హక్కులను కాలరాస్తున్న కేంద్ర ప్రభుత్వానికి వ్యతిరేకంగా ఫిబ్రవరి 12 న జరిగే అఖిలభారత సార్వత్రిక సమ్మెను జయప్రదం చేయాలని కార్మికులను పిలుపునివ్వడం జరిగింది. దేశంలోని మోడీ సర్కార్ పెంచిన వర్గ దాడిలో కోడ్స్ కీలకమైనవి ఉపాధి హామీ చట్టాన్ని ధ్వంసం చేసింది. మూడు రైతుల నల్ల చట్టాన్ని దొడ్డి దారిలో మళ్లీ తెచ్చే పనిలో ఉంది. విత్తన చట్టం దానిలో ఒకటి. కష్టజీవులందరిపై కసిగా దాడి సాగుతుంది. మన దేశంలో కార్మిక వర్గం సంఘటితమవడం మొదలుపెట్టి దాదాపు 150 ఏండ్లు. ఏ చట్టాలు లేకముందే కార్మికులు సంఘటితమయ్యారు. పోరాడి కొన్ని చట్టాలు సాధించుకున్నారు. స్వాతంత్ర్యనంతరమే ఫ్యాక్టరీ చట్టం (1948) ద్వారా ఎనిమిది గంటల పని అమలులోకి వచ్చింది. మన దేశ కార్మిక వర్గం చేసిన నిరంతర పోరాటాల వలన మన మన దేశంలో ఉన్న కార్మిక చట్టాలు బ్రిటిష్ వ్యతిరేకంగా భారతదేశంలో స్వతంత్రం వచ్చిన తర్వాత కొన్ని చట్టాలు పోరాట ఫలితంగానే వచ్చాయి ఈ చట్టాలని కాలరాయాలని నరేంద్ర మోడీ ప్రభుత్వం పన్నాగం పన్నింది. కాకులను కొట్టి గద్దలకు వేసినట్టు కార్మికులను బానిసలుగా చేయాలని పూనుకుంది. మరోపక్క రంగారెడ్డి జిల్లా మహేశ్వరం మండలం తుక్కుగూడ మంకల్ ఈ సిటీలలో కాంట్రాక్టీకరణ పేరుతో కనీసం కాంట్రాక్టర్లు మాస్టర్ రూల్ లను కూడా పాటించకుండా కార్మికుల నుండి నిలువు దోపిడీ చేస్తున్నారు. దూరపు ప్రాంతాల నుంచి కార్మికులను తీసుకొచ్చి మూడు నెలల వరకు కూడా వేతనాలు కార్మికులకు చెల్లించకుండా ఈ చట్టాల పేరుతోటి కార్మిక శ్రమను దోచుకుంటూ పాతకాలంలో బానిసలు లాగా వెట్టి చాకిరి చేసుకుంటున్నారు. దీని స్వరూపమే నాలుగు లేబర్ కోడ్ లు కార్మిక వర్గం అత్యధికమైన చైతన్యంతో కార్మిక హక్కుల కోసం ప్రతి ఒక్కరు పోరాటానికి సన్నద్ధం కావాలని కాంట్రాక్టీకరణను వ్యతిరేకించాలని ఎనిమిది గంటల పని దినాన్ని అమలు చేయాలని ప్రభుత్వం కాపాడాలని కార్మిక వర్గం కంకణం కట్టుకొని ఫిబ్రవరి 12 తారీకు అఖిలభారత సార్వత్రిక సమీన జయప్రదం చేయాలని పిలుపునిచ్చారు ఈ కార్యక్రమంలో ఏఐటీయూసీ జిల్లా కార్యవర్గ సభ్యులు కొమ్మగల రాజు, వైట్ క్లిప్ జనరల్ సెక్రటరీ ఎన్ యాదగిరి కల్పన సుందరయ్య సాయి కిషోర్ సానియా తదితరులు పాల్గొన్నారు.

# ఎల్బీనగర్ నియోజకవర్గంలో రెండేళ్లలోనే వందల కోట్ల అభివృద్ధి: మంత్రి శ్రీధర్ బాబు

**-టీపీసీసీ క్యాంపెయిన్ కమిటీ చైర్మన్, మాజీ ఎంపీ మధుయాష్కిగౌడ్**

**- ఎల్బీనగర్ నియోజకవర్గంలో రూ. 45 కోట్ల అభివృద్ధి పనులకు ఎమ్మెల్సీలు, కార్పొరేటర్లతో కలిసి శంకుస్థాపనలు చేసిన మంత్రి శ్రీధర్ బాబు**



**ఎల్బీనగర్ ప్రజా జ్యోతి ప్రతినిధి** ఎన్నికలు వస్తుంటాయి.. పోతుంటాయి.. కానీ మా కాంగ్రెస్ ప్రజా ప్రభుత్వంలో మేము జవాబుదారితనంతో పనిచేస్తున్నాం.. ప్రజలకు మౌలిక వసతులు కల్పించడంలో బాధ్యతతో పనిచేస్తున్నాం..' ఐటీ, ఇండస్ట్రియల్ శాఖ మరియు రంగారెడ్డి జిల్లా ఇన్చార్జి మంత్రివర్యులు దుద్దిల్ల శ్రీధర్ బాబు పేర్కొన్నారు. ఎల్బీనగర్ నియోజకవర్గం సుమారు 45 కోట్ల వ్యయంతో అభివృద్ధి పనులకు మంత్రివర్యులు శ్రీధర్ బాబు .టీపీసీసీ క్యాంపెయిన్ కమిటీ చైర్మన్, మాజీ ఎంపీ మధుయాష్కిగౌడ్ ఎమ్మెల్సీలు పట్నం మహేందర్ రెడ్డి బొగ్గారపు దయానంద్ కార్పొరేటర్లు ధర్పల్లి రాజశేఖర్ రెడ్డి బానోతు సుజాత నాయక్ రాగుల వెంకటేశ్వర్ రెడ్డి గార్లతో కలిసి శంకుస్థాపనలు చేశారు. ఈ సందర్భంగా శ్రీధర్ బాబు మాట్లాడుతూ.. నగరంలో ప్రజలకు మౌలిక వసతులు కల్పించడంతో పాటు, పెరుగుతున్న జనాభాకు అనుగుణంగా సదుపాయాలను మెరుగుపరుచుతున్నామని పేర్కొన్నారు. ఇందులో భాగంగా బ్రిడ్జిల నిర్మాణం, ఫ్లైఓవర్ల నిర్మాణం, నాలాల విస్తరణ చేపడుతున్నట్లు వివరించారు. రోజురోజుకు పెరుగుతున్న ట్రాఫిక్ ఒత్తిడిని తగ్గించేందుకు అవసరమైన చోట్ల బ్రిడ్జిలను నిర్మిస్తున్న తీరును వివరించారు. గత ప్రభుత్వం చేసిన అప్పుల కారణంగా ప్రతి నెల రూ. 6700 కోట్ల రూపాయలు వడ్డీ చెల్లిస్తున్నామని, ఆ డబ్బులను ప్రజా సంక్షేమానికి ఉపయోగిస్తే ప్రజలకు ఎంతో మేలు జరిగేది అన్నారు. బీఆర్ఎస్ లో మాదిరిగా కాకుండా ప్రతి నెలా మొదటి రోజునే ఉద్యోగులకు జీతాలు ఇస్తున్న ఘనత తమ కాంగ్రెస్ ప్రభుత్వాన్ని అన్నారు. ఎల్.బి.నగర్ నియోజకవర్గంలో మధుయాష్కి నేతృత్వంలో వందల కోట్ల రూపాయల అభివృద్ధి జరిగిందని, కాంగ్రెస్ పార్టీ కార్పొరేటర్లు అభివృద్ధి కోసం ఎంతో కృషి చేశారని అభినందించారు. ఉప్పల్, ఎల్బీనగర్ నియోజకవర్గం పరిధిలో రూ. 760 కోట్ల నిధులతో అభివృద్ధి చేసినట్లు వివరించారు. వారు అడిగిన ప్రతి అభివృద్ధి పనిని చేసి పెట్టినట్లు వివరించారు. గతంలోనూ ఇళ్ల నిర్మాణం చేపట్టి వనస్థలిపురం లాంటి టౌన్షిప్ లను నిర్మించిన ఘనత కాంగ్రెస్ పార్టీదని, ఇప్పుడు కూడా ఇందిరమ్మ ఇళ్ల నిర్మాణంతో పేదలకు ఇంటి వసతి కల్పిస్తున్నట్లు వివరించారు. వనస్థలిపురంలో మినీ ఆడిటోరియం నిర్మాణం చేపడతామని త్వరలో సీఎంతో శంకుస్థాపన చేయిస్తామని పేర్కొన్నారు. ఈ సందర్భంగా వనస్థలిపురం డివిజన్లో 5 కాలనీలలో కమ్యూనిటీ హాల్ లో నిర్మాణానికి మంజూరు చేస్తున్నట్లు ప్రకటించారు. మధుయాష్కి మాట్లాడుతూ గత బిఆర్ఎస్ 5 ఏళ్ల పాలనలో ఎల్బీనగర్ నియోజకవర్గం లో కేవలం ఉప్పల్, ఎల్బీనగర్లో రూ. 400 కోట్ల నిధులతో మాత్రమే అభివృద్ధి చేపట్టగా.. కాంగ్రెస్ పార్టీ రెండేళ్ల పాలనలో రూ. 760 కోట్ల నిధులతో అభివృద్ధి పనులు చేసిన ఘనత తమదన్నారు. కాంగ్రెస్ కార్యకర్తల జోలికి వస్తే బట్టలూడదీసి కొడతామని హెచ్చరించారు. తాము ఎవరిపైనా రాజకీయ కక్ష సాధింపులకు, అక్రమ కేసులను ప్రోత్సహించడం లేదని గుర్తు చేసుకోవాలన్నారు. ఎల్బీనగర్ నియోజకవర్గంలో అభివృద్దే ధ్యేయంగా ముందుకెళ్తున్నామని వివరించారు. కార్పొరేటర్లు ధర్పల్లి రాజశేఖర్ రెడ్డి రాగుల వెంకటేశ్వర్ రెడ్డి సుజాత నాయక్ మాట్లాడి ఐదేళ్ల కాలంలో తాము చేపట్టిన అభివృద్ధి పనుల గురించి వివరించారు. కార్యక్రమంలో సీనియర్ నాయకులు ముద్దగోని రామ్మోహన్ గౌడ్ మాజీ కార్పొరేటర్లు వజీర్ ప్రకాష్ గౌడ్ , ముద్దగోని లక్ష్మీ ప్రసన్న , పీసీసీ ప్రధాన కార్యదర్శి ఉప్పల శ్రీనివాస్ గుప్తా పృథ్వి చోదరి పీసీసీ కార్యదర్శి గజ్జి భాస్కర్ యాదవ్ , డివిజన్ అధ్యక్షులు వేణుగోపాల్ యాదవ్ , శశిధ రెడ్డి గారు, శ్రీపాల్ రెడ్డి , లింగాల కిషోర్ గౌడ్ మకుటం సదాశివుడు , కుట్ల నర్సింహా యాదవ్ చెన్నగోని రవీందర్ మంజులా రెడ్డి మార్కెట్ కమిటీ డైరెక్టర్లు పాశం అశోక్ గౌడ్ నేలపాటి రామారావు బుడ్డ సత్యనారాయణ గణేష్ నాయక్ , దేవాలయ కమిటీల ధర్మకర్తలు కంచర్ల కవిత ఓరుగంటి నరేష్ గారు, దుర్గా రెడ్డి తోకటి కిరణ్ , దిండు ప్రవీణ్ బండిగారి శ్రీనివాస్ విష్ణువర్ధన్ రెడ్డి నాగరాజు , భవాని శంకర్ మహిళా కాంగ్రెస్ ఎల్బీనగర్ అధ్యక్షురాలు స్వర్ణ మాధవి , మాజీ కౌన్సిలర్లు ఈశ్వరమ్మ యాదవ్ శాలిని , ప్రేమ్ నాథ్ నాయకులు కందికంటి శ్రీధర్ గౌడ్ దేరంగుల కృష్ణ , గోపిరెడ్డి చంద్రశేఖర్ రెడ్డి , గణేష్ రెడ్డి భీమిడి రామకృష్ణారెడ్డి బబ్బురి ఆనంద్, శశిధర్ రెడ్డి దాము మహేందర్ యాదవ్ , కొండోజు శ్రీనివాస్ , ప్రవీణ్ రెడ్డి, చిరంజీవి రవీందర్ గౌడ్ , వసంత , రోజా రెడ్డి , మణి శ్రీ వినయ్ పటేల్ , బొగ్గారపు శరత్ జగన్ యాదవ్ , వేణు గౌడ్, షేక్ షాకీర్, రిజ్వాన్ తదితరులు పాల్గొన్నారు.

# హైందవ సనాతన ధర్మ పరిరక్షణకు శివాజీ బాట

**- బడంగ్‌పేట్‌లో మహా శోభాయాత్రకు పిలుపు**

**- ముఖ్య అతిథులుగా రేసు నరసింహ రెడ్డి**

**- పోరెడ్డి శ్రీనివాస్ రెడ్డి నడికుడ యాదగిరి**





**మహేశ్వరం, ఫిబ్రవరి 10, (ప్రజా జ్యోతి)** మహేశ్వరం నియోజకవర్గం బడంగ్‌పేట్ సర్కిల్ ఛత్రపతి శివాజీ ఉత్సవ సమితి ఆధ్వర్యంలో హైందవ సనాతన ధర్మ పరిరక్షణే లక్ష్యంగా, బడంగ్‌పేట్ డివిజన్ అధ్యక్షులు రేసు నరసింహ రెడ్డి నాయకత్వంలో జేఎన్ఆర్ఎం కాలనీలో హిందూ బంధువులందరికీ పవిత్ర ఆహ్వానం ఘనంగా నిర్వహించడం జరిగింది. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా పోరెడ్డి శ్రీనివాస్ రెడ్డి, నడికుడ యాదగిరి, నిమ్మల రవికాంత్ గౌడ్, విచ్చేసి కార్యక్రమాన్ని మరింత శోభాయమానం చేశారు. ఈ సందర్భంగా పోరెడ్డి శ్రీనివాస్ రెడ్డి మాట్లాడుతూ, హైందవ సనాతన ధర్మాన్ని కాపాడటానికి తన జీవితాన్ని అంకితం చేసిన మహావీరుడు ఛత్రపతి శివాజీ మహారాజ్ అని కొనియాడారు. అన్యాయానికి ఎదురు నిలబడటం, ధర్మం కోసం పోరాడటం ప్రతి హిందువు కర్తవ్యమని తెలిపారు. శివాజీ మహారాజ్ చేసిన త్యాగాలు, ఆయన సాగించిన ధర్మ యుద్ధం నేటి తరానికి మార్గదర్శకమని పేర్కొన్నారు. హిందూ ధర్మంపై జరుగుతున్న దాడులకు ఎదురుగా నిలవాలంటే, హిందువులు జాతి--వర్గ--ప్రాంత భేదాలు పక్కనపెట్టి ఐక్యమవ్వాల్సిన సమయం ఇదే అని పిలుపునిచ్చారు. సనాతన ధర్మం నిలిచేంతవరకు భారతదేశం నిలుస్తుంది. ధర్మం కాపాడితే ధర్మమే మనల్ని కాపాడుతుంది అని స్పష్టం చేశారు. ఈ నెల 19వ తేదీ సాయంత్రం, కర్మంఘాట్ హనుమాన్ టెంపుల్ నుంచి బడంగ్‌పేట్ బటేల్ గుట్ట వరకు హైందవ సనాతన ధర్మ పరిరక్షణ సంకల్పంతో భారీ ఎత్తున శివాజీ శక్తి శోభాయాత్ర నిర్వహించనున్నట్లు తెలిపారు. ఇది కేవలం శోభాయాత్ర కాదు హిందూ సమాజ ఐక్యతకు పిలుపు సనాతన ధర్మ శక్తికి గర్జన శివాజీ మహారాజ్ ఆశయాలకు నివాళి ప్రతి హిందూ బంధువు కుటుంబ సమేతంగా తరలివచ్చి, మన ధర్మాన్ని, మన సంస్కృతిని, మన అస్తిత్వాన్ని కాపాడేందుకు శివాజీ బాటలో నడవాలని హృదయపూర్వక ఆహ్వానం పలికారు. ఈ కార్యక్రమంలో సీనియర్ నాయకులు ఏనుగు రామ్ రెడ్డి, కొంతం ప్రకాశ్ రెడ్డి, రావుల మల్లేష్, ఎడ్ల శ్రీశైలం, తీగల సురేందర్ రెడ్డి, రాళ్ల గూడెం రామకృష్ణారెడ్డి, ప్రవీణ్ గౌడ్, అంజి యాదవ్, రామానంద్ ప్రసాద్, ప్రవీణ్ శ్రీరాములు, లక్ష్మి విజయ సింగ్, రాజు రాంసింగ్, మోహన చారి సాయి వినోద్ చారి శివ దర్శన్ కాంతమ్మ తదితరులు పాల్గొన్నారు.

# మహేశ్వరం నుండి సబ్ రిజిస్టర్ కార్యాలయం తరలిస్తే ఉద్యమిస్తాం

**- మహేశ్వరం నుండి సబ్ రిజిస్టర్ కార్యాలయం తరలించొద్దు**

**- మహేశ్వరం గ్రామ సర్పంచ్ మునగపాటి నవీన్**

**- బిఆర్ఎస్ పార్టీ నాయకులు దయ్యాల శీను**

**- బిఆర్ఎస్ పార్టీ పట్టణ అధ్యక్షులు దుడ్డు క్రిష్ణ యాదవ్**



**మహేశ్వరం, ఫిబ్రవరి 10,(ప్రజా జ్యోతి)**మహేశ్వరం మండల కేంద్రంలోని సబ్ రిజిస్టర్ ఆఫీసును తరలిపోకుండా ఆపాలని మహేశ్వరం మండల కేంద్రంలోని సబ్ రిజిస్టర్ కు మహేశ్వరం గ్రామ సర్పంచ్ మునగపాటి నవీన్, బిఆర్ఎస్ పార్టీ నాయకులు దయ్యాల శీను వినతి పత్రం అందజేయడం జరిగింది. మహేశ్వరం లో 1995 నుండి కొనసాగుతున్న సబ్ రిజిస్టర్ కార్యాలయం మహేశ్వరం లోనే ఉండాలని ఎట్టి పరిస్థితుల్లో మహేశ్వరం నుండి ఈ కార్యాలయాన్ని తరలించకూడదని ఒకవేళ తరలిస్తే పెద్ద ఎత్తున బిఆర్ఎస్ పార్టీ తరపున ఉద్యమిస్తామని మహేశ్వరం సర్పంచ్ మునగపాటి నవీన్ స్పష్టం చేశారు. ఈ కార్యక్రమంలో మండల యూత్ ప్రెసిడెంట్ దయ్యాల శీను, బిఆర్ఎస్ పార్టీ పట్టణ అధ్యక్షులు దుడ్డు క్రిష్ణ యాదవ్, ఎం ఏ ఫరీద్, ఆవుల కాడి శ్రీశైలం యాదవ్, తదితరులు పాల్గొన్నారు.

# మహాశివరాత్రి, రంజాన్ పండగల సందర్భంగా ప్రత్యేక ఏర్పాట్లు చేయాలి

**- అధికారులతో సమీక్ష సమావేశం నిర్వహించిన**

**- మాజీ మంత్రి ఎమ్మెల్యే సబితా ఇంద్రారెడ్డి**







**మహేశ్వరం, ఫిబ్రవరి 10,(ప్రజా జ్యోతి)** మహేశ్వరం నియోజకవర్గంలోని జలపల్లి డిప్యూటీ కమిషనర్ కార్యాలయంలో జీహెచ్ఎంసీ డిప్యూటీ కమిషనర్, డీఏఈలు ఇతర అధికారులతో సమీక్ష సమావేశాన్ని మాజీ మంత్రి, మహేశ్వరం ఎమ్మెల్యే శ్రీమతి సబితా ఇంద్రారెడ్డి నిర్వహించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ, రానున్న మహాశివరాత్రి పండగ రంజాన్ మాసం సందర్భంగా ప్రజలకు ఎలాంటి ఇబ్బందులు కలగకుండా ముందస్తు ప్రణాళిక రూపొందించి తగిన చర్యలు చేపట్టాలని అధికారులను ఆదేశించారు. ముఖ్యంగా సానిటేషన్, వీధి దీపాలు, త్రాగునీటి సరఫరా నిరంతరం అందుబాటులో ఉండేలా చూడాలని సూచించారు. అలాగే, కొన్ని కాలనీల్లో పెండింగ్‌లో ఉన్న అభివృద్ధి పనులను త్వరితగతిన పూర్తి చేయాలని, టెండర్ ప్రక్రియలో ఉన్న పనులకు వెంటనే టెండర్లు పిలిచి పనులు ప్రారంభించాలని అధికారులకు స్పష్టమైన ఆదేశాలు ఇచ్చారు. ప్రజలు ఎక్కడా ఎలాంటి అవస్థలు ఎదుర్కోకుండా అధికారులు అప్రమత్తంగా వ్యవహరించాలని ఆమె తెలిపారు. ఈ సమావేశంలో జీహెచ్ఎంసీ డిప్యూటీ కమిషనర్ వెంకట్రామ్, డీఈ , ఏఈలు, సానిటేషన్ ఇన్‌స్పెక్టర్, ఇతర అధికారులు, స్థానిక నాయకులు తదితరులు పాల్గొన్నారు.

## ఎన్ డి తండా గ్రామాన్ని పరిశుభ్రంగా ఉంచుకోవాలని ఎన్ డి తండా సర్పంచ్ అరుణ గోపాల్ నాయక్

### - గ్రామంలో ఎలాంటి సమస్యలు ఉన్న మా దృష్టికి తీసుకురండి



**మహేశ్వరం, ఫిబ్రవరి 10,(ప్రజా జ్యోతి)** ఎన్ డి తండా గ్రామాన్ని పరిశుభ్రంగా ఉంచుకోవాలని ఎన్ డి తండా సర్పంచ్ అరుణ గోపాల్ నాయక్ అన్నారు. మహేశ్వరం మండలం వెండి తండ గ్రామపంచాయతీ లో గ్రామం పరిశుభ్రంగా ఉండాలని సర్పంచ్ ఆంగోత్ అరుణ గోపాల్ నాయక్ అన్నారు, ఈ సందర్భంగా సర్పంచ్ మాట్లాడుతూ,గ్రామాన్ని పరిశుభ్రంగా ఉంచుకోవాలని గ్రామంలో ఉన్నటువంటి చిన్న చిన్న పిచ్చి మొక్కలు తొలగించి, అలాగే గ్రామంలో డ్రైనేజ్ మరమ్మతులు దగ్గర ఉండి నిర్వహిస్తున్నారు. అలాగే ట్రాన్స్ఫారం ఏర్పాటు చేయడానికి దిమ్మె నిర్వహించారు. గ్రామ పరిశుభ్రత గురించి గ్రామస్తులకు తెలియజేశారు. ప్రతి ఒక్కరు చెత్తను తడి చెత్త పొడి చెత్త వేరుచేసి గ్రామపంచాయతీ వాహనంలోనే వేయాలని మనం గ్రామంలో పరిశుభ్రత పాటిస్తే ఎలాంటి రోగాల బారిన పడకుండా ఉంటారని గ్రామంలో వీధిలైట్లు, వాటర్ ఎలాంటి సమస్యలు ఉన్నా గ్రామపంచాయతీ దృష్టికి తీసుకురావాలని తెలిపారు. నా దృష్టికి వచ్చిన సమస్యలను వెంబడే పరిష్కరిస్తామని గ్రామాన్ని అభివృద్ధి చేయడమే నా లక్ష్యం అని తెలియజేశారు

## నక్షబాటను పై చర్యలు తీసుకోవాలి..!

### - తహసీల్దార్ కు పిర్యాది చేసిన గ్రామస్థులు



**నందిగామ, ఫిబ్రవరి 10(ప్రజాజ్యోతి):** నందిగామ మండల పరిధిలోని మేకగూడ గ్రామ పంచాయతీ గ్రామ సభలో గ్రామస్థులు నక్ష బాట మేకగూడ నుండి ఉన్నది. సర్వే చేసి రోడ్డు వేయాలని నందిగామ తహసీల్దార్ కు గ్రామస్థులు పిర్యాది చేసారు. ఈ కార్యక్రమంలో నాయకులు రాజు, శ్రీశైలం, మేకం రాజు, వెంకటేష్ తదితరులు పాల్గొన్నారు.

## గ్రామ అభివృద్ధికి అందరూ సహకరించాలి..!

### - సర్పంచ్ గాబ్రు చౌహాన్





**నందిగామ, ఫిబ్రవరి 10(ప్రజాజ్యోతి):** గ్రామ అభివృద్ధికి ప్రజలు అందరూ సహకరించాలి అని నందిగామ మండల పరిధిలోని చాకలిదాని గుట్ట తండా సర్పంచ్ గబ్రు చౌహాన్ అన్నారు. మంగళవారం సర్పంచ్ ఆధ్వర్యంలో గ్రామ సభ నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ గ్రామ అభివృద్ధికి పార్టీలకు అతీతంగా అందరూ సహకరించినపుడు గ్రామాలు అభివృద్ధి చెందుతాయని అన్నారు. ప్రతి ఒక్కరు ఇంటి పన్నులు, నల్ల బిల్లులు సకాలంలో చెల్లించాలని అన్నారు. గ్రామ ప్రజలకు ఏదైనా సమస్య ఉంటే నేరుగా సర్పంచ్ దృష్టికి తీసుకురావాలని అన్నారు. ఈ కార్యక్రమంలో ఉప సర్పంచ్, వార్డు సభ్యులు తదితరులు పాల్గొన్నారు.

# యాప్రాల్ మల్లన్న ఆలయంలో అంగరంగ వైభవంగా 91వ వార్షిక బ్రహ్మోత్సవాలు







**బోయిన్‌పల్లి, ఫిబ్రవరి 10 (ప్రజా జ్యోతి):** యాప్రాల్‌లోని శ్రీ మల్లన్న స్వామి దేవాలయంలో నిర్వహిస్తున్న 91వ వార్షిక బ్రహ్మోత్సవాలు అంగరంగ వైభవంగా కొనసాగుతున్నాయి. నాలుగు రోజులపాటు జరుగుతున్న ఈ ఉత్సవాల్లో భాగంగా ఆదివారం సత్యనారాయణ స్వామి సామూహిక వ్రతాలు భక్తిశ్రద్ధలతో నిర్వహించారు. అనంతరం రాత్రి ఘనంగా మల్లికార్జున స్వామి ఊరేగింపు చేపట్టారు. ఊరేగింపు సందర్భంగా ఆలయ పరిసరాలు భక్తుల జయజయధ్వానాలు, భజనలతో మార్మోగాయి. సోమ వారం స్వామివారి కల్యాణోత్సవం వైభవంగా నిర్వహించగా, సాయంత్రం భక్తులు పెద్ద ఎత్తున బోనాలు సమర్పించారు. మహిళలు సంప్రదాయ వేషధారణలో బోనాలతో తరలివచ్చి అమ్మవార్లకు మొక్కులు చెల్లించారు. ఈ ప్రత్యేక పూజా కార్యక్రమాల్లో ఆలయ కమిటీ సభ్యులు, యాదవ సంఘం నేతలు, భక్తులు సతీసమేతంగా పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు. బోనాలు, ఊరేగింపుల సమయంలో భక్తులు తమ మొక్కుబడులను తీర్చుకుంటూ భక్తి పారవశ్యంలో మునిగిపోయారు. ఉత్సవాల్లో భాగంగా నిర్వహించిన అగ్నిగుండాలు తొక్కడం, ఇనుప గొలుసులు తెంపడం వంటి సంప్రదాయ కార్యక్రమాలు భక్తులను విశేషంగా ఆకర్షించాయి. అనంతరం పెద్ద ఎత్తున అన్నదాన కార్యక్రమం నిర్వహించి భక్తులకు భోజన సదుపాయం కల్పించారు. భక్తుల సౌకర్యార్థం తాగునీరు, వైద్య సేవలు, భద్రతా ఏర్పాట్లు సహా అన్ని ఏర్పాట్లు పకడ్బందీగా చేసినట్లు ఆలయ కమిటీ సభ్యులు తెలిపారు. మంగళవారం ఎల్లమ్మ, పోలేరమ్మలకు బోనాలు సమర్పించడం, కల్యాణోత్సవంతో జాతర ఉత్సవాలు ఘనంగా ముగియనున్నట్లు వారు వెల్లడించారు.

# కార్మికుల సత్తా ఏమిటో మోడీ ప్రభుత్వానికి చూపించాలని

### -12వ తేదీన సార్వత్రిక సమ్మెలో పాల్గొని విజయవంతం చేయాలి

### - భారత కమ్యూనిస్టు పార్టీ బాలాపూర్ మండల కార్యదర్శి ముకుందం గారి చంద్రశేఖర్ రెడ్డి



**మహేశ్వరం, ఫిబ్రవరి 10,(ప్రజా జ్యోతి)** కామ్రేడ్ ఈనెల 12వ తారీకున భారతదేశ నలుమూలల కార్మికుడు ఎక్కడ ఉన్న సమ్మెలో పాల్గొని మన సత్తా ఏమిటో మోడీ ప్రభుత్వానికి చూపించాలని భారత కమ్యూనిస్టు పార్టీ బాలాపూర్ మండల కార్యదర్శి ముకుందం గారి చంద్రశేఖర్ రెడ్డిఅన్నారు. నాలుగు లేబర్ కోడ్ కార్మికులకు ఉరితాడుగా చేసి మోడీ ప్రభుత్వం ఇబ్బందుల పాలు చేసినందున కార్మిక లోకం మొత్తం సార్వత్రిక సమ్మె లో పాల్గొని మన హక్కులను సాధించుకునే వరకు మన రోజు కూలి పెంచేంతవరకు 76 సంవత్సరాల భారతదేశంలో ఇప్పటికీ రోజు కూలి మీద బతికేవారు లక్షల్లో ఉన్నారంటే ఈ ప్రభుత్వాలు మనకు ఏమి చేస్తుందో ఒక్కసారి మీరు ఆలోచించండి కార్మికులారా ఎదురు తిరిగి అడిగేంతవరకు మన జీతాలు 26 వేల రూపాయలు నెలకు ప్రతి కార్మికునికి వచ్చేంతవరకు రేపు జరగబోయే 12 వ తారీకు సార్వత్రిక సమ్మెలో పాల్గొనాలని బాలాపూర్ మండల్ లో ఉన్న కార్మిక లోకం 12 వ తారీకు ఈ నెల తప్పనిసరిగా డ్యూటీలకు వెళ్లకుండా పనికి వెళ్లకుండా అందరూ సమ్మెలో పాల్గొంటేనే బిజెపి గవర్నమెంట్ కు కార్మికులు అంటే ఏమిటో తెలుస్తుంది నేనొక్కడిని సమ్మెలో పాల్గొనకపోతే ఏమవుతుంది అందరు చేస్తున్నారు కదా అని ఆలోచనలో కార్మికులు ఉంటే ఎప్పటికీ మన సమస్యలు పరిష్కారం కావు కామ్రేడ్ దయచేసి కార్మికులందరూ సమ్మెలో పాల్గొని సమ్మెను విజయవంతం చేయాలని పోరాడితే పోయేదేంది బానిస సంకెళ్లు తప్ప అనే నినాదాన్ని మనం ముందుకు తీసుకెళ్లాలని అప్పుడే పేదోని బతుకులు బాగుపడతాయని పేదోడు కన్ను ఎర్ర చేస్తే బిజెపి ప్రభుత్వానికి ఏమవుతుందో అని మనం చెప్పాలంటే 12న జరిగే సార్వత్రిక సమ్మెలో పాల్గొని విజయవంతం చేయాలని కోరారు.

# లారీని వెనుక వైపు నుండి ఢీ కొట్టిన అంబులెన్స్

### - పేషంట్ అంబులెన్స్ సిబ్బందికి గాయాలు

**అబ్దుల్లాపూర్ మెట్టు ఫిబ్రవరి 10 (ప్రజాజ్యోతి)** అంబులెన్స్ డ్రైవర్ నిర్లక్ష్యంగా వేగంగా డ్రైవింగ్ చేయడంతో పలువురికి గాయాలు అయిన సంఘటన వనస్థలిపురం పోలీస్ స్టేషన్ పరిధిలో చోటుచేసుకుంది. వనస్థలిపురం పోలీస్ స్టేషన్ ఇన్స్పెక్టర్ టి. మహేష్ తెలిపిన వివరాల ప్రకారం మంగళవారం మధ్యాహ్నం సుమారు ఒంటి గంట సమయంలో హయత్ నగర్ నుండి వనస్థలిపురం వైపు ఒక లారీ( టీజీ 07 యు 5018) రోడ్డు పక్కనుండి వెళు తుండగా డీర్ పార్క్ వద్దకు చేరుకుంటున్న సమయంలో ఓ అంబులెన్స్( టీఎస్ 11 యు బి 3291) డ్రైవర్ చొప్పరి కుమారస్వామి తన వాహనాన్ని వేగంగా నిర్లక్ష్యంగా డ్రైవింగ్ చేసుకుంటూ వచ్చి లారీని వెనుక వైపు నుండి బలంగా ఢీకొట్టడం జరిగింది. ఈ ఘటనలో అంబులెన్స్ లో ఉన్న పాండయ్య అనే పేషంటు,అటెండర్ చంద్రకళ, చొప్పరి కుమారస్వామికి గాయాలతో రక్తస్రావం జరిగింది. ఈ ప్రమాదంలో అంబులెన్స్ డ్యామేజ్ కాగా లారీ వెనుక వైపు భాగం కూడా దెబ్బతింది. అంబులెన్స్ లో ప్రయాణిస్తున్న పాండయ్య అనే పేషంట్ ఫిర్యాదు తీసుకున్నామని, అంబులెన్స్ డ్రైవర్ చొప్పరి కుమారస్వామి పై చర్యలు తీసుకోవడం జరుగుతుందని వనస్థలిపురం పోలీస్ స్టేషన్ ఇన్స్పెక్టర్ టి మహేష్ తెలిపారు.



# పోలేపల్లి ఎల్లమ్మ జాతర ఏర్పాట్లను పరిశీలించిన కలెక్టర్ మరియు ఎస్పీ



**కొడంగల్ ఫిబ్రవరి 10 ప్రజా జ్యోతి న్యూస్ :** పోలేపల్లి ఎల్లమ్మ జాతర పురస్కరించుకొని ఈనెల 12వ తేదీ నుండి ప్రారంభం అయ్యే పోలే పల్లి ఎల్లమ్మ దేవస్థానం జాతరకు వచ్చే భక్తులకు విస్తృత ఏర్పాట్లు చేపట్టాలని జిల్లా కలెక్టర్ ప్రతీక్ జైన్ అన్నారు. మంగళవారం కొడంగల్ నియోజకవర్గం దుద్యాల మండలం, పోలె పల్లి గ్రామం ఎల్లమ్మ జాతర నిర్వహిస్తున్నందున జిల్లా ఎస్ పి స్నేహ మెహర, సబ్ కలెక్టర్ ఉమా శంకర్ ప్రసాద్ లతో కలిసి ఆలయ ప్రాంగణ మందిరంలో సంబంధిత అధికారులతో కలెక్టర్ సమన్వయ సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ... తేదీ 12-2-2026నుండి పోలె పల్లి ఎల్లమ్మ జాతర ప్రారంభం అవుతున్న నేపథ్యంలో పూర్తి స్థాయి ఏర్పాట్లు చేయాలన్నారు. వారం రోజులపాటు ఉత్సవాలు నిర్వహిస్తున్నందున జాతరకు వచ్చే సుమారు లక్షకు పైగా వచ్చే భక్తులకు ఎటువంటి ఇబ్బందులు కలగకుండా పటిష్టమైన ఏర్పాట్లు చేపడుతూ పర్యవేక్షణ చేపట్టాలన్నారు. జాతర నిర్వహణ పై రోజువారీగా సమీక్షించుకుంటూ ముందుకు పోవాలన్నారు. నిరంతర విద్యుత్ సరఫరా జరగాలని, అవసరమైతే జనరేటర్ ను ఏర్పాటు చేసుకోవాలని,విద్యుత్ అధికారులకు సూచించారు. అంబులెన్సు లు,వైద్య శిబిరాలు ఏర్పాటు చేయాలని, అత్యవసరమయ్యే మందులు అందుబాటులో ఉంచుకోవాలని, డాక్టర్లు, వైద్య సిబ్బంది భక్తులకు నిరంతరం సేవలందిస్తూ 24 గంటలు అందుబాటులో ఉండాలన్నారు. శానిటేషన్ విస్తృతంగా చేపట్టి బ్లీచింగ్ చేయించాలని, త్రాగునీరు క్లోరినేషన్ చేయించాలని, దోమల నియంత్రణకు ఫాగింగ్ చేపట్టాలన్నారు. భక్తుల కొరకు ఆర్టీసీ అధికారులు అదనంగా బస్సులను వేయాలన్నారు. పార్కింగ్ ప్రదేశాలు ఏర్పాటు చేయాలనీ, ఇంజనీరింగ్ శాఖ అధికారులు ప్రమాదాలు జరగకుండా సూచిక బోర్డులు ఏర్పాటు చేయాలన్నారు. దైవ దర్శనానికి వచ్చే భక్తులు ఇబ్బంది పడకుండా బారి కేడింగ్ పట్టాలన్నారు. ఆర్చి నుండి దేవాలయం వరకు రోడ్డు లేవలింగ్ పనులు చేపట్టాలని, జాతరకు సుదూర ప్రాంతాల నుండి వచ్చే భక్తులకు త్రాగునీరు, మొబైల్ టై లెట్స్ ఏర్పాటు చేయుటకు ప్రణాళిక లు సిద్ధం చేయాలన్నారు. కంట్రోల్ రూమ్ ఏర్పాటు చేయాలనీ, పోలీస్, రెవిన్యూ, పంచాయతీ, వైద్య ఆరోగ్య, విద్యుత్, షిఫ్ట్ లవారీగా సిబ్బందిని ఏర్పాటు చేయాలన్నారు. జాతర నిర్వహిస్తున్న వారం రోజులుఆలయం విద్యుత్ దీపాలతో దేదీప్యమానంగా కనిపించాలని, ఆలయ ప్రాంగణమంతా లైట్లు ఏర్పాటు చేసి భక్తులకు ఇబ్బందులు కలగకుండా చూడాలన్నారు. జిల్లా ఎస్పీ స్నేహ మెహర మాట్లాడుతూ అన్ని శాఖ ల సమన్వయము తో ముందు కెళ్లాలని, క్యూ లైన్ దగ్గర మహిళా పోలీస్ సిబ్బంది ని, పార్కింగ్ ప్లేస్ లో పోలీస్ సిబ్బంది ని ఏర్పాటు చేస్తామన్నారు. ఎలాంటి అవాంచనీ య సంఘటన లు జరుగకుండా పూర్తి బందో బస్తూ ఏర్పాటు చేస్తామన్నారు. అనంతరం ఎలమ్మ అమ్మ వారిని దర్శనం చేసుకున్నారు. ఈ సమన్వయ సమావేశంలో కడ ప్రత్యేక అధికారి వెంకట్ రెడ్డి, దేవాలయం ఇ ఓ రాజేందర్ రెడ్డి., చైర్మన్ వెంకటేష్, డి పి ఓ జయసుధ,ఆరోగ్య శాఖాధికారి స్వర్ణ కుమారి,ఆర్ అండ్ బి, విద్యుత్ శాఖ,సర్పంచ్, సంబంధిత అధికారులు, తదితరులు పాల్గొన్నారు.

# ఘనంగా జిల్లా సమైక్య అధ్యక్షరాలు జానకి జన్మదిన వేడుకలు

## శుభాకాంక్షలు తెలియజేసిన పిడి డిఆర్డిఏ మండలఅధికారులు

**బషీరాబాద్ ఫిబ్రవరి 10 ప్రజాజ్యోతి** బషీరాబాద్ మండల కేంద్రంలో జిల్లా సమైక్య అధ్యక్షురాలు జానకి జన్మదిన వేడుకలు మంగళవారం బషీరాబాద్ సమ్మెక్య భవనం, వికారాబాద్ డిఆర్డిఏ కార్యాలయంలో పిడి డిఆర్డిఏ శ్రీనివాస్,అడిషనల్ డిఆర్డి ఓ నర్సింలు, డిపిఎం నర్సింలు కొమరయ్య, సమైక్య ఏపీఎం పద్మారావు, శ్రీనిధి మేనేజర్ లక్ష్మీనారాయణ,మండల సూపరిండెంట్ విజయ్ కుమారి, సీనియర్ అసి స్టెంట్ షేర్ ఖాన్, డి ఆర్డిఏ కార్యాలయ సిబ్బంది, సమైక్య సిబ్బంది ఘనంగా శాలువా పూలమాలతో సన్మానించి గిఫ్టుఅందించి స్వీట్స్ తినిపించి శుభాకాంక్షలు తెలియజేశారు. జానకి జన్మదిన వేడుకల సందర్భంగా శ్రీ లక్ష్మీ ప్రసన్న చారిటబుల్ ట్రస్ట్ చిన్నపిల్లల వారికి మంగళవారం అన్నదాన కార్యక్రమం ఏర్పాటు చేశారు. ఈ సందర్భంలో వారు మాట్లాడుతూ మహిళా సాధారికతకు జిల్లా సమైక్య చేస్తున్న కృషి అభినందనీయమని పేర్కొన్నారు మహిళా సంఘాలబలోపేతం సాయం ఉపాధి కార్యక్రమంలో అమల్లోజానకి



పాత్ర కీలకమని అన్నారు. ఈ కార్యక్రమంలో సమ్మెక్య సిబ్బంది సీసీలు కృష్ణ సేవన్ నాయక్, రాములు, జగదీష్ అంబయ్య, నర్సమ్మ, స్కూల్ మాజీ చైర్మన్ అబ్దుల్ సత్తార్, సమైక్య సిబ్బంది ఏవోలు,డిఆర్డిఏ కార్యాలయం సిబ్బంది,డ్వాక్రా మహిళలు తదితరులు పాల్గొన్నారు.

# అనంతగిరి రహదారిలో రోడ్డు ప్రమాదం

## - ముగ్గురికి గాయాలు

**వికారాబాద్ ప్రతినిధి, ఫిబ్రవరి10( ప్రజా జ్యోతి):** వికారాబాద్ అనంతగిరి రోడ్డులో రెండు కార్లు ఢీకొని ముగ్గురికి తీవ్ర గాయాలైన సంఘటన చోటు చేసుకుంది. వికారాబాద్ పట్టణ సీఐ తెలిపిన వివరాలు ఇలా ఉన్నాయి.. మంగళవారం మధ్యాహ్నం సుమారు 3 గంటల సమయంలో అనంతగిరి వైపు వెళ్లే రహదారిపై రోడ్డు ప్రమాదం జరిగింది. రహదారి పక్కన ఆగి ఉన్న ఎపి 25 ఎక్యు 9889 నంబర్ గల బీఎండబ్ల్యూ కారును, హైదరాబాద్ నుంచి అనంతగిరి వైపు వెళ్తున్న టిజి 08 సి 3980 నంబర్ గల కారు ఢీకొట్టింది. ఆ సమయంలో ఎదురుగా వస్తున్న టిఎస్ 34 సి 0756 నంబర్ గల యూనికాన్ వాహనాన్ని కూడా కారు ఢీకొనడంతో ప్రమాదం తీవ్రత పెరిగింది. ఈ ఘటనలో యూనికాన్ వాహనంపై ప్రయాణిస్తున్న రావుఫ్ కి తీవ్ర గాయాలు కాగా, ఇలియాస్, యూసిఫ్లకు స్వల్ప గాయాలయ్యాయి. గాయప డిన వారిని వెంటనే చికిత్స కోసం ఆస్పత్రికి తరలించారు. రావుఫ్ పరిస్థితి విషమంగా ఉండటం తో మెరుగైన చికిత్స కోసం హైదరాబాద్‌కు తరలించగా, మిగతా ఇద్దరు స్థానిక ఆస్పత్రిలో చికిత్స పొందుతున్నారు. అదే సమయంలో, కారు నడుపుతున్న వంశీ తన కాబోయే భార్యతో కలిసి ప్రీ వెడ్డింగ్ షూట్ కోసం వెళ్తుండగా ఈ ప్రమాదం జరిగినట్లు సమాచారం. ప్రమాదానికి గల పూర్తి వివరాలు తెలియాల్సి ఉందని పోలీసులు తెలిపారు.



# గ్రామ అభివృద్దే లక్ష్యంగా పెట్టుకున్న గ్రామ పంచాయతీ కరోబర్



**మర్పల్లి ప్రజా జ్యోతి :** మండల పరిధిలోని బుచన్ పల్లి గ్రామంలో సంజీవ రెడ్డి గ్రామ కారోబర్ గా బాధ్యతలు చేపట్టి నెల రోజులు అయినప్పటికీ గ్రామ అభివృద్ధి మరియు పరిశుబ్ర తనే లక్ష్యంగా ముందుకు సాగుతున్నాడని గ్రామస్తులు హర్షం వ్యక్తం చేస్తున్నారు మూలములన గల్లి గల్లి తిరిగి ఎటు మురికిగా మారిన గ్రామ పరిశుద్ధ కార్మికులతో శుభ్రం చేయించడం, ఉదయం గ్రామ పంచాయతీ ట్రాక్టర్ సహాయంతో తడి పొడి చెత్త వేరు చేసే విధంగా పరిశుద్ధ కార్మికులతో చెప్పడం, వీధి దీపాల సమస్యను పరిష్కరించడం వంటి విషయాలు ఎన్నో విధాలుగా తన సొంత పనులా చేయడం పట్ల గ్రామస్తులు అర్షం వ్యక్తం చేస్తున్నారు

# దార్లపల్లి పరిసరాలు పరిశుభ్రం చేస్తున్న గ్రామ సర్పంచ్ తలారి దుర్గమ్మ బాలరాజ్




**ఫిబ్రవరి 10 : ప్రజా జ్యోతి** మర్పల్లి మండలం దార్లపల్లి గ్రామంలో పరిసరాలు పరిశుభ్రం చేయిస్తున్న గ్రామ సర్పంచ్ తలారి దుర్గమ్మ బాలరాజు గ్రామంలో మురికి కాలువలు డ్రైనేజీలు వీధి వీధిన పరిసరాలు పరిశుభ్రత కార్యక్రమంలో గ్రామాన్ని పరిశుభ్రంగా చేస్తున్నట్లు గ్రామ సర్పంచ్ తెలిపారు గ్రామ ప్రజలతో గ్రామ పెద్దలతో ఎప్పటికప్పుడు గ్రామం గురించి చర్చించి గ్రామ అభివృద్ధి కోసం గ్రామ పరిసరాల పరిశుభ్రత కోసం నా వంతుఎల్లవేళలా కృషి చేస్తానని గ్రామ సర్పంచ్ తలారి దుర్గమ్మ బాలరాజు తెలిపారు

# మైనర్ బాలికపై లైంగిక దాడి కేసులో నిందితుడికి 5 ఏళ్ల కఠిన కారాగార శిక్ష

## - పోక్సో చట్టం కింద కీలక తీర్పు వెలువరించిన పరిగి ప్రత్యేక సెషన్స్ కోర్టు

**పరిగి, ఫిబ్రవరి 10 (ప్రజాజ్యోతి):** వికారాబాద్ జిల్లా పరిగి పోలీస్ స్టేషన్ పరిధిలోని మల్లెవోనిగూడెం గ్రామంలో మైనర్ బాలికపై జరిగిన లైంగిక దాడి కేసులో కోర్టు కీలక తీర్పు వెలువరించింది. వికారాబాద్ జిల్లా, అదనపు జిల్లా సెషన్స్ జడ్జి కమ్ ప్రత్యేక సెషన్స్ కోర్టు న్యాయమూర్తి చంద్ర కిషోర్, క్రైమ్ నెంబర్ 119/2022 యు/ఎస్ కేసులో నిందితుడిని దోషిగా నిర్ధారించారు. 2022 సంవత్సరంలో 9 సంవత్సరాల మైనర్ బాలికపై జరిగిన అఘాయిత్యానికి సంబంధించి, అప్పటి పరిగి స్టేషన్ హౌస్ ఆఫీసర్ పి. విఠల్ రెడ్డి కేసు నమోదు చేశారు. ఐపిసి సెక్షన్లు 366, 354, 506 తో పాటు పోక్సో చట్టం సెక్షన్ 9 ఆర్/డబ్ల్యూ 10 కింద కేసు నమోదు అయింది. ఈ కేసులో నిందితుడు మొహమ్మద్ సర్దార్ మియా (తండ్రి: జహంగీర్, వయస్సు: 63, వృత్తి: వ్యవసాయం, నివాసం: మల్లెవోనిగూడెం గ్రామం) పోక్సో చట్టం కింద నేరం చేసినట్టు కోర్టు నిర్ధారించింది. ఆయనకు 5 సంవత్సరాల కఠిన కారాగార శిక్షతో పాటు రూ. 15,000 జరిమానా విధిస్తూ తీర్పు వెలువరించింది. జరిమానా చెల్లించకపోతే అదనపు శిక్ష అనుభవించాల్సి ఉంటుందని కోర్టు స్పష్టం చేసింది. ఈ వివరాలను ప్రస్తుత స్టేషన్ హౌస్ ఆఫీసర్ బి. మోహన్ కృష్ణ వెల్లడించారు. ఈ కేసు విచారణలో సీఐ ఎస్. శ్రీనివాస్ రెడ్డి, అదనపు పబ్లిక్ ప్రాసిక్యూటర్ మెరాజ్ ఫిర్దౌస్, సీడీఓ జగన్ మోహన్ రెడ్డి, బ్రీఫింగ్ ఆఫీసర్ నిరంజన్ గౌడ్, లీగల్ ఆఫీసర్ బరోసా సెంటర్ కీర్తి కీలక పాత్ర పోషించారని తెలిపారు. పిల్లలపై జరుగుతున్న లైంగిక నేరాలపై కఠిన చర్యలు తప్పనిసరి అనే దిశగా ఈ తీర్పు సమాజానికి బలమైన సందేశాన్ని ఇస్తుందని న్యాయ నిపుణులు అభిప్రాయపడ్డారు. బాధిత బాలల రక్షణకు పోక్సో చట్టం ఎంత కఠినంగా అమలులో ఉందో ఈ కేసు మరోసారి స్పష్టం చేసిందని వారు పేర్కొన్నారు.